ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 14, ఫిబ్రవరి 2026 16 పేజీలు



# హస్తం.. హవా..!



2వ పేజీలో...

## ఉమ్మడి ఖమ్మంలో 7 మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం...!!

ఉమ్మడి ఖమ్మం లో 223 వార్డులలో కాంగ్రెస్ 141 బిఆర్ఎస్ 34, సిపిఐ 26 సిపిఎం 4, బీజేపీ 2, ఇండిపెండెంట్‌లు 16లలో గెలుపు

సత్తా చాటిన మంత్రులు, పొంగులేటి, భట్టి, ఎమ్మెల్యేలు..

బొక్క బోర్లా పడ్డ బీఆర్ఎస్



ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7 మున్సిపాలిటీలు,1 కార్పొరేషన్ లో జరిగిన ఎన్నికలలో శుక్రవారం వెల్లడైన ఫలితాలలో కాంగ్రెస్ తన హవా కొనసాగించింది. ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం, వైరా, సత్తుపల్లి,మధిర, కల్లూరు మున్సిపాలిటీలను కాంగ్రెస్ స్వీప్ చేయగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందు,అశ్వరావుపేట మున్సిపాలిటీలను పూర్తి మెజారిటీతో కైవసం చేసుకుంది, కొత్తగూడెం కార్పొరేషన్‌లో మాత్రమే హంగ్ ఏర్పడే అవకాశం ఉంది. అవిభక్త ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లో మొత్తం 223 వార్డులకు ఎన్నికలు జరగగా వాటిలో కాంగ్రెస్ 141 వార్డులను, బిఆర్ఎస్ 34, సిపిఐ 26, సిపిఎం 4, బీజేపీ 2, ఇండిపెండెంట్ లు 16 వార్డులను గెలుచుకున్నారు.

## రాక్షస క్రీడలో.. మునిపుంగవుడే రారాజు



16 లో..

పేట మున్సిపల్ ఎన్నికల్లో జననేత జయకేతనం

జూపల్లికి రాజయోగం

మున్సిపాలిటీ తొలి పీఠంపై కింగ్ మేకర్

ఛైర్‌పర్సన్‌గా మిసెస్ రమేష్

హస్తం ఇరగదీసింది

22 సిగ్మెంట్స్‌లో 17 కైవసం

16 న పదవీ ప్రమాణ స్వీకారం

ఈ విజయం ప్రజలకు అంకితమన్న ఎంఎల్ఎ జారె

నమ్మకాన్ని వమ్ముచేయబోమన్న ఛైర్మెన్ అభ్యర్థిని శశికళ

అశ్వారావుపేట/ప్రభాతవార్త



2వ పేజీలో...

## కొత్తగూడెంలో.. ఖంగుతిన్న కాంగ్రెస్

### కొత్తగూడెం కార్పొరేషన్‌పై ఎగిరిన అరుణపతాకం

సిపిఐకి అగ్రస్థానం

8 స్థానాలు కైవసం చేసుకున్న బిఆర్ఎస్

పనిచేయని అధికార ధనబలం

ఆత్మగౌరవమే నెగ్గింది : ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: తొలి సారిగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్పై అరుణపతాకం ఎగిరింది. అహంకారం, ఆత్మగౌరవానికి నడుమ అత్యంత ఉత్కంఠ భరిత ఎన్నికల ఫలితాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. పాల్వంచలోని అనుబోస్ కాలేజీలో జరిగిన లెక్కింపు ప్రక్రియ మొదలైన క్షణం నుండి ఆఖరి నిమిషం వరకు ఫలితాలపై అంతా ఆత్రుతగా ఎదురు చూశారు. సిపిఐ 22 డివిజన్లలో విజయఢంకా మోగించింది. మరి కొన్ని స్థానాల్లో సిపిఐ అతి తక్కువ ఓట్ల తేడాతో ఓటమి పాలైంది. కాంగ్రెస్ 22, బిఆర్ఎస్ 08, స్వతంత్ర అభ్యర్థులు 06, సిపిఎం 01, బిజేపి 01 స్థానాల్లో విజయం సాధించాయి.

## సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా



2వ పేజీలో...

### సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీలో ఎగిరిన కాంగ్రెస్ జెండా...

### సత్తుపల్లిలో 17, కల్లూరు లో 12 వార్డులు కాంగ్రెస్ కైవసం...

సత్తుపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గంలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పీఠం దక్కించు కొని రెండు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరేసింది. సత్తుపల్లి సెంట్ మేరీస్ స్కూల్లో

## ఇల్లందు 'మకుటం'.. కోరం కవచం

# హస్తం హవా.....!

## మొదటి పేజీ తరువాయి..

**ఖమ్మంలో హవా కొనసాగించిన కాంగ్రెస్....**

ఖమ్మం జిల్లాలో హస్తం హవా కొనసాగింది... జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక అవార్డులను చేసుకొని తన ప్రాబల్యాన్ని చాటింది. ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ బొక్క బోర్లా పడ్డది .. కమ్యూనిస్టులు తాము అనుకున్న స్థాయిలో రాణించలేకపోయారు.తమ పట్టు మేరకు అక్కడక్కడ కొన్ని వార్డులను గెలుచుకున్నప్పటికీ తాము ఊహించిన స్థాయిలో వార్డులను గెలవకపోవడంతో నీరసించారు. బిజెపి ఎక్కడా బోని కొట్టలేదు.. ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో 117 వార్డులకు ఎన్నికలు జరగగా వాటిలో కాంగ్రెస్ 83 వార్డులను,బిఆర్ఎస్ 21 వార్డులను, సిపిఎం 3 వార్డులను, సిపిఐ 4 వార్డులను, ఇండిపెండెంట్లు 6 వార్డులను గెలుచుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మొత్తం 106 వార్డులలో కాంగ్రెస్ 58 బి ఆర్ ఎస్ 13 సిపిఐ 22 సిపిఎం1, బీజేపీ 2 ఇండిపెండెంట్లు 10 వార్డులను గెలుచుకున్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలోని 32 వార్డులు గాను కాంగ్రెస్ 24 వార్డులను, బిఆర్ఎస్ 2, సిపిఎం 2, సిపిఐ 3, స్వతంత్ర అభ్యర్థి 1 వార్డులను గెలుచుకున్నారు. అత్యధిక స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఆ పార్టీకే దక్కనున్నాయి. వైరా మున్సిపాలిటీలోని 20 వార్డులలో కాంగ్రెస్ 12 బి ఆర్ఎస్ 5, సిపిఎం 1, సిపిఐ 1, ఇండిపెండెంట్ 1 గెలుచుకున్నారు. ఈ మున్సిపాలిటీలో మెజారిటీ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోవడం ద్వారా చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఆ పార్టీకే దక్కనున్నాయి. సత్తుపల్లి మున్సిపాలిటీలోని 23 వార్డులలో 17 వార్డులను కాంగ్రెస్ గెలుచుకోగా టిఆర్ఎస్ 6 వార్డులను గెలుచుకుంది.. ఇక్కడ మెజారిటీ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోవడం ద్వారా చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు ఆ పార్టీకే దక్కనున్నాయి. అదేవిధంగా కల్లూరు మున్సిపాలిటీలో 20 వార్డులకు ఎన్నికలు జరగగా 12 వార్డులను కాంగ్రెస్ బిఆర్ఎస్ 7 ఇండిపెండెంట్లు 1 గెలుచుకున్నారు.మధిర మున్సిపాలిటీలోని 22 వార్డుల గాను 18 వార్డులను కాంగ్రెస్,బిఆర్ఎస్ 1 ఇండిపెండెంట్లు 3 వార్డులను గెలుచుకున్నారు......

**కొత్తగూడెం కార్పొరేషన్‌లో హంగ్....**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్ లో అంగు ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. మొత్తం 60 వార్డులకు ఎన్నికలు జరగక శుక్రవారం వెల్లడైన ఫలితాలలో కాంగ్రెస్ 22 సిపిఐ 22 బిఆర్ఎస్ ఎనిమిది సిపిఐ ఒకటి బిజెపి ఒకటి ఇండిపెండెంట్లు ఆరు వార్డులను గెలుచుకున్నారు ఇక్కడ ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దాటి గెలుచుకోకపోవడంతో అంగు ఏర్పడే అవకాశాలు మెండుగా ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు అయితే అధికార కాంగ్రెస్ పార్టీ తోనే సిపిఐ కలిసి మేయర్ డిప్యూటీ మేయర్ స్థానాలను గెలిచే అవకాశం ఉన్నట్లు.

అదేవిధంగా ఇల్లందు మున్సిపాలిటీలోని 24 వార్డులకు గాను కాంగ్రెస్ 19 బి ఆర్ ఎస్ 3,ఇండిపెండెంట్లు 2 వార్డులను గెలుచుకున్నారు. ఇక్కడ కాంగ్రెస్ హవా కొనసాగడంతో చైర్మన్,వైస్ చైర్మన్ లను ఆ పార్టీ సునాయసనంగా గెలిచే అవకాశం ఉంది.అశ్వరావుపేట మున్సిపాలిటీలో 22 వార్డులకు ఎన్నికలు జరగగా కాంగ్రెస్ 17, బిఆర్ఎస్ 2, బీజేపీ 1,ఇండిపెండెంట్లు 2వార్డులను గెలుచుకున్నాయి. ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ లను గెలుచుకుంటుంది.....

**సత్తా చాటిన మంత్రులు భట్టి, పొంగులేటి...**

ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీలో స్థానికఎమ్మెల్యే అయిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ కైవసం చేసుకొని తన సత్తాను చాటారు.

ఏ పార్టీతో పొత్తు లేకుండా సింగిల్‌గానే పోటీ చేసి 24 వార్డులను గెలుచుకోవడం ద్వారా తన బలాన్ని మరోసారి నిరూపించుకున్నారు. గత అసెంబ్లీలో జరిగిన ఫలితాలను రిపీట్ చేశారని పలువురు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా మధిరలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 22 వార్డులు గాను 18 వార్డులను గెలుచుకొని తన సత్తాను చాటారు.

మధిర నియోజకవర్గం లో తనకున్న బలాన్ని బట్టి మరోసారి నిరూపించారు. అదేవిధంగా సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సత్తుపల్లి,కల్లూరు మున్సిపాలిటీలను గెలుచుకొని తన బలాన్ని సత్తాను నిరూపించారు.. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సైతం తన సత్తాను చాటారు. అదేవిధంగా ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు తమ ప్రాబల్యాన్ని మరోసారి మున్సిపల్ ఎన్నికల ద్వారా నిరూపించారు.

# సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా....

## మొదటి పేజీ తరువాయి..

ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్లో రెండు రౌండ్లు 23 టేబుల్స్ ఏర్పాటు చేసి కమిషనర్ కే నరసింహా ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ ఓట్ల లెక్కింపు సాయంత్రం నాలుగు గంటలకల్లా ఫలితాలు పూర్తిస్థాయిలో వచ్చేసాయి. పలు వార్డులలో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల మధ్య నువ్వా నేనా అన్నట్టు కౌంటింగ్ ఫలితాలు కొన సాగాయి. సత్తుపల్లి మున్సిపాలిటీలో 23 వార్డులు గాను, 17 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకోగా, 6 వార్డులు బిఆర్ఎస్ పార్టీ ఖాతాలో జమ చేసుకుంది.

**కాంగ్రెస్‌లో గెలుపొందిన అభ్యర్థులు....**

ఒకటో వార్డు మట్టప్రసాద్ సమీప అభ్యర్థి మీద 200 ఓట్లు మెజార్టీ, మూడో వార్డు బొంతు సుమలత సమీప అభ్యర్థి మీద 262 ఓట్ల మెజా ర్టీ, నాలుగో వార్డ్ గ్రాండ్ మోలాలి 53 ఓట్లు మెజార్టీ, ఐదో వార్డు షేక్ అక్కింపాషా 80 ఓట్ల మెజార్టీ, ఆరో వార్డు తోట సుజలారాణి 241 ఓట్లు మెజార్టీ, ఏడో వార్డు మహమ్మద్ నసీం 25 ఓట్ల మెజార్టీ, ఎనిమి దవ వార్డు బండారు శరత్ చంద్ర 305 ఓట్లు మెజార్టీ, తొమ్మిదో వార్డు జగన్నాథం శీను 260 ఓట్లు మెజార్టీ, పదో వార్డు మట్ట దేవ జ్యోతి 336 ఓట్లు మెజార్టీ, 13వ వార్డు ఉప్పు నాగమణి 277ఓట్లు మెజార్టీ, 15వ వార్డు దూదిపాల రాంబాబు 60 ఓట్ల మెజార్టీ, 16వ వార్డు జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఏడు ఓట్ల మెజార్టీ, 18వ వార్డు పరసా మానస 90 ఓట్లు మెజార్టీ, 19వ వార్డు కర్నాటి విజయ కుమారి 265 ఓట్లు మెజార్టీ, 21 వ వార్డు మందపాటి ప్రభాకర్ రెడ్డి 55 ఓట్లు మెజార్టీ, 22వ వార్డు మహమ్మద్ రెహానా బేగం 280 ఓట్లు మెజార్టీ, ఇరువాడ అపర్ణ 47 ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు.

**బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన అభ్యర్థులు...**

రెండో వార్డ్ వీరపునేని రాధిక సమీప అభ్యర్థి మీద 104 ఓట్ల మెజార్టీ, 11వ వార్డు జాన్ మహమ్మద్ మిర్జా 45 ఓట్ల మెజార్టీ, 12వ వార్డు జొన్నలగడ్డ లత 140 ఓట్ల మెజార్టీ, 14వ వార్డు కూచంపూడి.మహేష్ 94 ఓట్ల మెజార్టీ, 17వ వార్డు కొత్తూరు తులసి 120 ఓట్లు మెజార్టీ, 20వ వార్డు బెల్లంకొండ రాము 180 ఓట్లు మెజార్టీ, తో గెలుపొందారు. నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు అత్యధిక ఓట్ల మెజార్టీతో అభ్యర్థులను గెలిపి ంచి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీకి దక్కించినందుకు గాను రెండు మున్సిపాలిటీలకు చెందిన ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయా నంద విజయ్ కుమార్లు ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందిర మ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మెచ్చుకొని, జిల్లాలోని మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదం వైపు నడిపిస్తున్నందుకు గాను అభివృద్ధికి పై రెండు మున్సిపాలిటీకి చెందిన ప్రజలు పట్టం కట్టారని ఈ సందర్భంగా పేరుపేరునా ఓటర్లకుఎమ్మెల్యే దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. పై రెండు మున్సిపాలిటీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే దంపతులు మున్సిపాలిటీలోని ప్రజలకు హామీ ఇచ్చారు.

# కొత్తగూడెంలో.. ఖంగుతిన్న కాంగ్రెస్

## మొదటి పేజీ తరువాయి..

**ఖంగుతిన్న కాంగ్రెస్**

వెలువడిన ఫలితాలతో కాంగ్రెస్ పార్టీకి ఖంగుతున్నది. 35కి పైగా స్థానాల్లో విజ సాధిస్తామని ధీమా వ్యక్తం చేసినప్పటికీ 22తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అహంకారానికి ఆత్మగౌరవానికి నడుమ సాగిన ఉత్కంఠ భరిత ఎన్నికల్లో ఫలితాల్లో సిపిఐ విసిరిన పంజాకు కాంగ్రెస్ పార్టీ విలవిల్లాడిపోయింది. మంత్రితో పాటు ఎంపి, ఇతర రాష్ట్ర స్థాయి నాయకులను మోహరించినప్పటికీ నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే కమ్యూనిస్టు పార్టీనే ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకున్నారు.

సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణతోపాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్సి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పార్టీ శ్రేణుల విజయం కోసం 60 డివిజన్ల వ్యాప్తంగా విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారానికి అన్ని డివిజన్ల వ్యాప్తంగా ప్రజలు నీరాజనాలు పట్టారు. వార్డుల్లో ప్రజల నుండి వచ్చిన ఆదరణతోనే గెలుపు తీరాలు చేరడం ఖాయమని తేలిపోగా, శుక్రవారం వెలువడిన ఫలితాలు అందుకు నిలువెత్తు నిదర్శనగా నిలిచాయి. వీరికితోడుగా టిడిపి, దళిత సంఘాలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఈ విజయంలో పాల్పంచుకున్నాయి. అధికార, ధన బలంతో ఓట్లను కొనుగోలు చేయాలనే అధికార పార్టీ ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొడుతూ కమ్యూనిస్టు పార్టీకి పట్టం కట్టారు. అహంకారానికి ఆత్మ గౌరవానికి సాగిన ఈ పోరులో ఆత్మగౌరవమే నెగ్గింది.

# ఇల్లందు 'మకుటం'.. కోరం కవచం

**న్సిపల్ పోరులో 'హస్తం' సునామీ..**

**ప్రత్యర్థులు గల్లంతు..**

**ఎమ్మెల్యే కోరం కనకయ్య అప్రతిహత వ్యూహం**

**కోరం సురేందర్ మార్క్..**

ఇల్లందు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఇల్లందు గడ్డపై కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ విశ్వరూపాన్ని ప్రదర్శించిం ది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వా నికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేస్తూ, కోరం సురేందర్ క్షేత్రస్థాయి వ్యూహర చనతో కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మున్సిపాలిటీపై అజేయమైన విజయా న్ని నమోదు చేసింది. 24 వార్డులకు గాను ఏకంగా 19 వార్డులను కైవసం చేసుకొని మున్సిపల్ పీఠాన్ని హస్తం సొంతం చేసుకుంది.



**వ్యూహకర్తగా కనకయ్య.. సేనాపతిగా సురేందర్**

ఈ విజయం వెనుక ఎమ్మెల్యే కోరం కనకయ్య దూర దృష్టి, అభివృద్ధి మంత్రం స్పష్టంగా కనిపి స్తున్నాయి. అభ్యర్థుల ఎంపికలో ఆయన చూపిన చొరవ, ప్రచారంలో ఆయన పలికిన అక్షరం ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. మరోవైపు సీనియర్ నాయకుడు కోరం సురేందర్ ప్రతి వార్డులోనూ కార్యకర్తలను సమన్వయం చేస్తూ, ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చేసిన కృషితో ఇల్లందులో కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది.

**విజయ దుందుభి మోగించిన అభ్యర్థులు**

కాంగ్రెస్ ప్రభంజనంలో విపక్షాలు కొట్టుకుపోయాయి. 8వ వార్డులో రేఖ స్వరూప 444 ఓట్లు మెజార్టీతో ముందంజలో ఉన్నారు. అదేవిధంగా 4వ వార్డులో మహమ్మద్ కుష్బూ, 24వ వార్డులో చేనిగారపు శృతి తలా 425 ఓట్లతో తిరుగులేని విజయాన్ని సాధించారు. 17వ వార్డులో పెండేల రాజు (358), 14వ వార్డులో నిరుడు ఉపేంద్ర (306) భారీ మెజారిటీలతో విజయం సాధించి ఎమ్మెల్యే కోరం కనకయ్య నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. దొడ్డ కిరణ్ మిత్ర, అజ్మీరా వంశీ, చిల్లా విజయ భారతి, రాధ కమల్ కోరి, గోపగాని రాజు, గండె పద్మ, మెరుగు కార్తీక్, మొగిలి లక్ష్మి, రంప రమ్య, సోని భాయి కోరి, ఉల్లింగ విజయలక్ష్మి, మహమ్మద్ జాఫర్, నీలాపు రమేష్, కొండపల్లి సరిత వంటి హేమాహేమీల గెలుపుతో కాంగ్రెస్ సంబురాల్లో మునిగిపోయింది.

**నేతల అభినందనలు.. శ్రేణుల ఉత్సాహం**

విజయం సాధించిన నూతన కౌన్సిలర్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య, సీనియర్ నాయకులు కోరం సురేందర్, మాజీ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు హృదయపూర్వకంగా అభినందించారు.కాంగ్రెస్ 19,బిఆర్ఎస్ 03 స్వతంత్రులు 02 వార్డులలో గెలవడంతో చైర్మన్ పీఠం కాంగ్రెస్ కు ఖాయమనేది స్పష్టమైంది. పట్టణమంతా గులాబీ రంగు వెలవెలబోగా, హస్తం పార్టీ రంగులతో పండుగ వాతావరణం నెలకొంది."ఇది ఇల్లందు పురోగతికి ప్రజలు వేసిన ఓటు. కోరం కనకయ్య నాయకత్వంలో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం. కార్యకర్తల కష్టానికి దక్కిన ఫలితమని కోరం సురేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు.

# సిపిఎం సీనియర్ నాయకులు బిక్షం మృతి తీరని లోటు

### జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పింజరమడుగు గ్రా మంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తలికొండ బిక్షం మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం బిక్షం వ ృ త దే ఎ ని క నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తలి కొండ బిక్షం చిన్ననాటి నుండి సిపిఎం పార్టీలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, పింజరమడుగు ఉప సర్పం చ్ వింజం



నాగభూషణం, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మండల నాయకులు బాదావత్ శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు, కారేపల్లి సిపి ఎం కార్యదర్శి కుందనపు నరేందర్, డివి జన్ కమిటీ సభ్యురాలు ఉమావతి, మం డల కమిటీ సభ్యులు కిన్నెర రామచంద్ర య్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య, వింజం వెంకటేశ్వర్లు, తాళ్లూరి జనార్ధన్, పెరమయ్య సైదులు, సర్పంచ్ జి. భాష, కుటుంబ సభ్యులు పుల్లయ్య, వెంకయ్య సత్యం, వారి కుమారులు, గుడిమెట్ల శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి వైద్యశాలను సందర్శించిన జిల్లా మలేరియా ఆఫీసర్

కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాత వార్త:

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా ఆఫీసర్ డాక్టర్ ప్రతాపు సంపత్ శుక్రవారం సందర్శించా రు. ఈ సందర్భంగా గత సంవత్స రంలో పీహెచ్ సి పరిధిలో నమోదైన మలేరి యా, డెంగ్యూ పాజిటివ్ కేసుల వివరా లను డాక్టర్ నెల్లూరి చందన, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మలేరియా పాజిటివ్ కేసులు నమోదు కాలేదని, నాలుగు డెంగ్యూ కేసులు పాజిటివ్ గా రావడంతో వారికి మెరుగైన వైద్య చికిత్స అందించడంతో ఆరోగ్య ప రంగా వారు కోలుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నెల్లూరి చందన, ఏఎంఓ నరసింహారావు, హెచ్ఈ ఓ కే. వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు రాధాకృష్ణ, లక్షి ్మ, స్టాఫ్ నర్స్ పుష్పలత, ఎల్ టి కల్లూ రి ఉమామహేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్ష..కార్యదర్శులుగా అత్తులూరి కోటాచారి..

### బాల బత్తుల శివకుమార్.

ఏన్కూరు, ఫిబ్రవరి13, ప్రభాత వార్త :



ఏన్కూరు మండల విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. విశ్వ బ్రాహ్మణ మండల సంఘ అధ్యక్షులుగా అత్తులూరి కోటాచారి..కార్యద ర్శిగా బాలబత్తుల శివకుమార్..ఉపాధ్యక్షులుగా బండపల్లి బ్రహ్మచారి..రుద్రా క్షల నాగాచార్యులను ఎన్నుకొన్నారు. జూలూరుపాడు.. తల్లాడ మండల విశ్వ బ్రాహ్మణ నాయకులు తిప్పర్తి శివ..రుద్రాక్షల నరసింహచారి అధ్యక్షతన నూ తన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ప్రచార కార్యదర్శిగా అనంతోజు కృష్ణమా చారి..కోశాధికారులుగా కొనపర్తి కోటాచారి..మల్లెల నాగేశ్వరరావు..అనంత రాజు కృష్ణమాచారి నియమితులు అయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పదిలం రామకోటయ్య..సత్తనపల్లి నరసింహచారి..తబిటి వెంకటేశ్వర్లు..మదూరు వెంకటేశ్వర్లు..పడకంటి వెంకటనరసయ్య..మదూరి రవీంద్రచారి..తూమాటి పుల్లాచారి..తనికెపాటి మాధవాచారి..కొరివి భాస్కరాచారి..మద్దోజ బ్రహ్మం.. మద్దోజు రామాచారి..కన్నెకంటి రామకృష్ణ..గౌరవ అధ్యక్షులుగా చిట్టోజు రామాచారి..జుజ్జురి కృష్ణమాచారి..శ్రీరామోజు నరసింహాచారి..ఉరిమెళ్ల వెంకటాచారి..మల్లెల కోటాచార్యులను ఎన్నుకున్నారు.

# సొంత ఇంటి కల నెరవేరింది

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశం

### ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన దంపతులు

కారేపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల ద్వారా మా సొంత ఇంటి కల నెరవేరిందని గృహప్రవేశం చేసిన దంపతులు అన్నారు. మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల పథకం భాగంగా ఇంటి నిర్మాణం పూర్తి చేసిన పప్పుల శ్రీను-జ్యోతి దంపతులు, గృహప్రవేశం చేశారు. తమ ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనేది వారి జీవితకాల కోరిక మాత్రమే కాదు, ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇళ్లు మంజూరు చేస్తోంది. నిర్మాణ దశలో లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఎటువంటి దళారి వ్యవస్థ లేకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నేరుగా జమ అవుతున్నాయి, అని తెలిపారు. పేదల చిరకాల కోరిక నెరవేర్చడంలో ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించడం ఎంతో ఆనందకరమని, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నాయకత్వంలో ప్రాంతంలో అభివృద్ధి కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ వీరభద్రం, మధ్యాహ్నపు సుధాకర్, రిపోర్టర్ కందుల ప్రసాద్ పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో హోటళ్ల దే ప్రధాన పాత్ర

### నూతన దాబా హోటల్ ప్రారంభోత్సవంలో మల్లి బాబు యాదవ్

కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

సమాజం లో యాంత్రిక జీవనమైన ఈ రోజుల్లో ప్రజల జీవనశైలి మారడం వలన వారి కనీస అవసరాలు తీర్చడంలో హోటళ్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పశు వుల సంత ఎదురుగా గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు ఆధ్వర్యంలో శుక్ర వారం నాడు నూతనంగా డాబా హోటల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, పిఎసిఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, గ్రామ సర్పంచ్ ధరావత్ అనురాధ లు పాల్గొని ప్రారంభోత్స వం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మా నవ జీవనం నానాటికి రకరకాలుగా దశ లుగా మారిపోతుందని, గతంలో ట్రాక్టర్లు యంత్రాలు లేనప్పుడు గ్రామాలలో పాడి అభివృద్ధి చెందిందని, దీని వల్ల స్వచ్ఛమై న పాలు దొరికేవని, ఉదయం ఇంటిదగ్గర టీ తాగి వెళితే మళ్లీ టీ ధ్యాస లేకుండా ఉండేది. కానీ నేడు మానవులు రకరకాల ఆలోచనలతో, వ్యాపార అభివృద్ధిలో ము నిగిపోవడం వలన జీవితంలో అనేక మా ర్లు టీ త్రాగటం అని అలవాటయింది. అంతేకాక ఆహార పదార్థాలు చేయడానికి తినడానికి ఇంటి వద్ద సరిగా సమయం లేకపోవడం వలన, వెళ్ళినప్పుడు బయ ట తినాల్సిన పరిస్థితి



ఏర్పడింది. ఇలాం టి అవసరాలు తీర్చడానికి హోటల్ అవస రం ఏర్పడిందని, నాణ్యమైన పదార్థాలు అందిస్తే హోటల్ త్వరగా అభివృద్ధి చెం దుతుందని, హోటల్ ప్రొప్రైటర్ మేకల లక్షీ ్మనారాయణ కు సూచించి, అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నట్లు మల్లి బాబు యా దవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటకూ రి శివయ్య, షేక్ రబ్బానీ పాషా, ధరావత్ లాలు, భూక్య నాగేంద్రబాబు, నల్లమోతు లక్ష ్మయ్య, జన్నారపు లింగయ్య, జక్కంపూ డి వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్, తోట కూరి భద్రయ్య, చాకలి రాములు, దేరం గుల తిరపయ్య, రాయల నాగ శంకర్, పాటిబండ్ల ప్రసాదు, బాదావత్ నాగరాజు, బండి ఎల్లయ్య, బత్తుల సంగయ్య, మేకల మహేష్ బాబు, గుగులోతు రవి, అంబడి పూడి వెంకటయ్య, ఉన్నం ప్రభాకర్, చింతల వెంకయ్య, పల్లె వెంకట రాములు, చల్ల మల్లయ్య, నాగండ్ల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతినలుగురు పై కేసు నమోదు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:

మణుగూరు లోని గుట్ట మల్లారం ఏరియాలో ఈ నెల 6వ తేదీన ర అడ్డగర్ల సురేష్ అనే వ్యక్తిని గుట్ట మల్లారం ప్రాంతంలో ఒంటి పై పెట్రోల్ పోసుకొని తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యాడు. మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి తల్లి ధనలక్షి ్మ సురేష్ మృతి హత్య కేసుగా పరిగణించాలి అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు సి ఐ పాటి నాగబాబు తెలిపారు.

# ముచ్చర్ల నర్సరీని సందర్శించిన సర్పంచ్‌లూసి

కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలోసర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ నర్స రీనిశుక్రవారం సందర్శించారు. ఈ సందర్భం గా ప్రజలకు ఉపయోగపడే మొక్కలను పెంచాలని ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ మంజులకు కోరారు. అనంతరం ఇజిఎస్ పనులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. అనురాధ, ఎఫ్ఏ మంజుల, కూలీలు, ముఠామేస్త్రిలు పాల్గొన్నారు.



# గిరిజనుల ఇలవేల్పు - మోతె గడ్డ వీరభద్రుడు

- కాకతీయుల నాటి దేవాలయం
- గోదావరిలో కాలిపడకప పడవ ప్రయాణం
- భక్తుల కోరిన కోర్కెలు తీర్చే వీరభద్రుడిగా ప్రసిద్ధి
- భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు



**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:**
పవిత్ర గోదావరి నది మధ్యలో మోతెగడ్డ దీవిలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రుస్వామి గిరిజనుల ఇలవేల్పుగా కొలుస్తుంటారు.గౌతమీ పదీ ద్వీపంలో వెలసిన వీరభద్రుని ఆలయానికి శివరాత్రి రోజున భక్తులు తెలంగాణ రాష్ట్రం నలుమూల నుంచే కాకుండా పక్కనే ఉన్న ఆంధ్ర, ఒరిస్సా, చత్తీస్ఘడ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వస్తారు. ఈ ద్వీపం చుట్టూ నీరు ఉన్నప్పటికీ గౌతమీనది ఎంత ఉదృతంగీ ప్రవహిస్తున్నప్పటికీ ఈ ద్వీపంలోని ఆలయంలోకి చుక్కనీరు కూడా రాకపోవడం విశేషం. ఈ ద్వీపం గోదావరి పెరుగుతుంటే దానికీ అనుగుణంగా ఎత్తు పెరుగుతుందని, ఇది వీరభద్రుని మహత్యమని భక్తుల విశ్వాసం. శివరాత్రి పర్వదినాన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కాకతీయుల నాటి ఆలయం కావడంతో దేవాలయం నిర్మాణంలో మార్పులు, చేర్పులు కొద్దిగా చేసినప్పటికీ భక్తుల సౌకర్యార్థం శాశ్వత ఏర్పాటులు చేయకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతుంటారు.

**- గోదావరిలో కాలినడకన, పడవ ప్రయాణం.....**

మోతె గడ్డ వీరభద్రుని దర్శించుకునేందుకు భక్తులు గోదావరిలె పడవలలో, కాలినడకన ప్రయాణం చేసి ఆలయానికి చేరుకుంటారు. ఈ ఆలయానికి వెళ్లాలంటే మోతె పుష్కర ఘాట్ నుంచి పడవలలో వెళ్లాలి, అలాగే భద్రాచలం నుంచి ఐదు కిలోమీటర్లు దూరంలో ఉన్న చెన్నంపేట, చింతలగూడెం గ్రామాలకు చేరుకుని అక్కడి నుంచి గోదావరి నది ఒడ్డున కాలినడకన ఆలయానికి చేరుకోవాలి.

**- భక్తులు కోరిన కోర్కెలు తీర్చే వీరభద్రుడిగా ప్రసిద్ధి...**

భక్తులు కోరిన కోర్కెలు తీర్చే వీరభద్రుడిగా ప్రసిద్ధి, గిరిజనుల ఇలవేల్పుగా కొలబడుతున్న శ్రీభద్ర కాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయానికి మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఇక్కడికి ఉమ్మడి జిల్లాల నుంచే కాకుండా ఇతర జిల్లాలు, సమీప రాష్ట్రాలైన ఆంధ్ర, చత్తీస్ ఘడ్, ఒడిశా, మహారాష్ట్రల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. శివరాత్రి పర్వదిన రోజు స్వామి వారిని భక్తులు దర్శించుకుని రాత్రి అంతా జాగారం చేసి అర్ధరాత్రి జరిగే స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి మరుసటి రోజు తిరిగి భక్తులు ఇళ్లకు వెళ్లాతారు.



**- భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు**


**- ఆలయ కార్యనిర్వాణాధికారి శేషయ్య**

ఫిబ్రవరి 15 ఆదివారం ఫాల్గుణ శుద్ధ తదియ వరకు జరిగే శ్రీ వీరభ్రద స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి మహోత్సవాల కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి శేషయ్య అన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందని, 15 ఆదివారం రాత్రి 10గంటల 30నిముషాల నుండి తెల్లవారుజామున 4గంటల వరకు శ్రీ భద్రాకాళి సమేత శ్రీ వేరభద్రస్వామి కళ్యాణ మహోత్సవం కళ్యాణ మండలంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్డులు, స్నానాల వాటికలు ఏర్పాటు చేస్తున్నామని, రహదారి బాట మార్గంలో సైతం మంచి నీటి సదుపాయాలను, ఫైర్, గజా ఈత గాళ్లను అందుబాటులో ఉంచుతామని అన్నారు. విద్యుత్ సౌకర్యం కోసం దేవస్థానం అధికారులు ద్వార జనరెటర్స్ ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు.

**- మోతెగడ్డ ఆలయ అభివృద్ధికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు కృషి**

**- తాళ్లూరి ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరు పంచాక్షరయ్య**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతెగడ్డ వీరభద్రడి ఆలయ అభివృద్ధికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య తెలిపారు. జనవరి నెలలో మోతే గడ్డ వీరభద్రుని ఆలయంలో తమ ట్రస్టు ద్వారా గతేడాది వరదలకు కూలిపోయిన గోడ నిర్మాణంతో పాటు కళ్యాణ మండపం నిర్మాణం. జనవరి నెలలో పనులు ప్రారంభించామని తెలిపారు. సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు.గతంలోనూ ఆలయ అభివృద్ధికి వివిధ పనులు చేసినట్లు వివరించారు. ధ్వజస్తంభం నిర్మాణంతో పాటు స్వామి వారికి ఆభరణాలు బహుకరించినట్లు తెలిపారు. తన కుమారులు ప్రవాస భారతీయులు డాక్టర్ తాళ్లూరి రాజా శ్రీకృష్ణ, తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, కుమార్తె డాక్టర్ గొట్టిపాటి అనితారాణి ల సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరుపల్లి వంశీకృష్ణ, పిఎసిఎస్ మాజీ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు లు ఆలయ అభివృద్ధి పనులను నిత్యం పర్యవేక్షి ంచారు.




## వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యం

**- విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షుడు డా.రమేష్**

భద్రాచలం, ప్రభాతవార్త :




శుక్రవారం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థుల్లో ప్రకృతి,రాజ్యాంగం మరియు సైంటిఫిక్ టెంపర్ పట్ల అవగాహన కోసం సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు టి.రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యమని ప్రజా శాస్త్రవేత్త ప్రకృతిని వైజ్ఞానిక దృక్పథాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో జనవరి 27 నుండి ఫిబ్రవరి 28 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విజ్ఞాన దర్శిని ది నెహ్రూ సెంటర్ మరియు నేచర్ ఫౌండేషన్ సంస్థల ఆధ్వర్యంలో ప్రకృతి వైజ్ఞానిక యాత్రని 27న సోమశిల లో ప్రారంభించి ఈ యాత్ర భద్రాద్రి జిల్లా భద్రాచలం రావటం సంతోషంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో విద్యార్థులకు సైంటిఫిక్ టెంపర్ ఉండటం లేదని, మనిషి విశ్వాంతరాల్లోకి ప్రయాణిస్తున్న మూడ నమ్మకాలు కూడా వెంటనే ప్రయాణిస్తున్నాయని, వీటిని వీడి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రశ్నించడం,ఆలోచడం ద్వారా జ్ఞానం వస్తున్నాదని, తద్వారా నిర్ణయాలు తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ ఆశాల జాన్ మిల్టన్, బోటాని డిపార్ట్మెంట్ నాగ సమీరా మరియు విజ్ఞాన దర్శిని నాయకులు రాజేశ్వరావు,వెంకట్ ఉలవల, సత్య, అప్పారావు, సత్యనారాయణ, పోలీస్ ప్రసాద్,కృష్ణ,విజయ్,డా. ప్రసాద్ తో పాటు, కన్ను శరీర మరియు అవయవ దాన ప్రోత్సాహస సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంజి ఈశ్వర లింగం,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత సమాజం కోసం కృషి చేద్దాం

**- యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**- దుమ్ముగూడెం సీఐ సర్పంచులు ఉపసర్పంచ్ లతో సమావేశం నిర్వహించిన పోలీసులు**



దుమ్ముగూడెం. ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని యువత గంజాయి మత్తు పదార్థాలకు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండేలా సర్పంచులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సిఐ వెంకటప్పయ్య సూచించారు శుక్రవారం మండలంలోని సర్పంచులు,ఉప సర్పంచు లతో పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలోని యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు ఆసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండేలా గ్రామాల్లో గ్రామసభలు పెట్టి అవగాహన కల్పించాలన్నారు అలాగే ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మద్యం తాగి ద్విచక్ర వాహనాలపై ప్రయాణించవద్దని మైనర్లకు బైకులు ఇవ్వవద్దని తెలిపారు ప్రస్తుతం సైబర్ మోసాలు బాగా జరుగుతున్న నేపథ్యంలో సైబర్ మోసాల పట్ల గ్రామాల్లో అవగాహన కల్పించేలా ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు యువత బహిరంగంగా మద్యం తాగడం ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడ్ చేయడం వంటి వాటిని గ్రామస్థాయిలోనే నివారించాలని తెలిపారు మైనర్లు ప్రేమ వ్యవహారాల వల్ల పోక్సో కేసుల్లో ఇరుక్కొని ఇబ్బందులు పడుతున్నారని పోక్సో చట్టం పై యువతకు గ్రామంలోని పెద్దలతో కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో కొత్త వ్యక్తుల సంచారం ఉంటే సమాచారం ఇవ్వాలన్నారు అలాగే మండలం లో ఎక్కడ కూడా గంజాయి అనే మాట వినపడవద్దని దానికోసం అందరూ కృషి చేయాలన్నారు గంజాయి సమాచారం ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు పోలీస్ శాఖ నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన సర్పంచులతో తెలిపారు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న ఘటనల పై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## పదవ తరగతిలో 100 ఉత్తీర్ణత సాధించాలి

దుమ్ముగూడెం . ప్రభాతవార్త :




పదవ తరగతి పరీక్షల 100 ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని పరీక్షలకు సన్నద్ధం కావాలని పాఠశాల హెచ్ఎం రాధాకృష్ణ అన్నారు ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల రామచంద్రుని పేట లో శుక్రవారం ఫేర్వెల్ డే జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాధాకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎలాంటి ఉన్నతిని ఎదగాలి చదువుకోవాలి ఏ గ్రూపులు తీసుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుంది ఈ సంవత్సరం పదో తరగతి విద్యార్థినిలకు మంచి ఫలితాలు రావడం కోసం క్రమశిక్షణగా సబ్జెక్టులు వారిగా సమయం కేటాయించుకుని సమయం వృధా చేయకుండా ఎగ్జామ్ కు సన్నద్ధమై సబ్జెక్టులో ఏమైనా డౌట్ ఉంటే సబ్జెక్టు టీచర్ కు అడిగి తెలుసుకోవాలని అందరూ మంచి మార్కులతో పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిలు 100 మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆయన తెలిపారు ఫేర్వెల్ డేకు ముఖ్యఅతిథిగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ హరీష్ కుమార్ హాజరై విద్యార్థినులకు మంచి సలహాలు సూచనలు ఇచ్చారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాలకృష్ణ ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ ఉపాధ్యాయుడు సైదులు పద్మ మేడం కృష్ణ కుమారి శాంతి అనూష జమున, జయ పి డి. పార్వతి జయమ్మ డిప్యూటీ వార్డెన్ సంధ్య క్రాఫ్ట్ టీచర్ సరస్వతి భీమరాజు సిఆర్టి లు వరలక్ష్మి ్మ భాస్కర్ పార్వతి ఏఎన్ఎం విద్యార్థిని లు పాల్గొన్నారు

## చోరీకి యత్నం

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో ఉన్న ఒక కిరాణా షాపులో గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి యత్నించారు శబ్దాలు వినబడడంతో షాపు యజమాని కేకలు వేయడంతో పారిపోయారు జరిగిన సంఘటనపై షాపు యజమాని శుక్రవారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని పలు కాలనీలలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు కొర్రాజులగుట్ట సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మత్తులు చేస్తున్నామని,కావున కొర్రాజులగుట్ట సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఏరియా పరిధిలో గల ఏఎంసీ కాలనీ, భగవాన్ దాస్ కాలనీ, కొర్రాజులగుట్ట, అల్లూరి సీతారాం కాలనీ, ఎమ్మెల్యే కాలనీ,ఎంపీ కాలనీ, జగదీష్ కాలనీ, చర్ల రోడ్ లలో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలియజేశారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయ దర్వాజా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న - ఉమా సురేందర్

**టేకులపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం కోయగూడెం నూతన గ్రామపంచాయతీ కార్యాలయం దర్వాజా ముహూర్త శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమా సురేందర్ కోయగూడెం సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ వారి చేతుల మీదుగా కోయగూడెం గ్రామపంచాయతీ సెక్రటరీ వసంతరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ



కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల ప్రారంభం

**పాల్వంచ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:**




పాల్వంచ మండల పరిధిలోని బసవతారక కాలనీ గ్రామపంచాయితీ లో



ఉపాధి హామీ పథకం కింద గ్రామ ప్రజలకు అవసరమైన పలుగు, పారా,బొచ్చెలు, సర్పంచ్ జరపుల కాషామ్మా చేతుల మీదుగా,పంచాయతీ కార్యదర్శి,పాలకవర్గం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.అదే విధంగా గ్రామ పంచాయతీకి మంజూరైన 60,000 లీటర్ల సామర్థంతో కూడిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి,సర్పంచ్ ఆధ్వర్యంలో పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెబ్ కాస్టింగ్ ద్వారా కౌంటింగ్ ప్రక్రియ పర్యవేక్షణ

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐడీఓసీ కార్యాలయం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్షంగా



పరిశీలిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ప్రతి దశను పర్యవేక్షి స్తూ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా లెక్కింపు జరుగుతున్నదని తెలిపారు. కౌంటింగ్ హాళ్లలో భద్రతా చర్యలు పటిష్ఠంగా అమలు చేయబడినట్లు, ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్లు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ బాక్సుల సీల్స్ పరిశీలన, ఓట్ల లెక్కింపు, రౌండ్ వారీ ఫలితాల నమోదు వంటి అంశాలను జిల్లా స్థాయి నుండి నిరంతరం పర్యవేక్షి స్తూ ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రక్రియ కొనసాగేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.

# మహాశివరాత్రి వేడుకకు శివాలయం ముస్తాబు...

**- పవిత్ర క్షేత్రంలో మూడు రోజులు పాటు శివరాత్రి ఉత్సవాలు**

**అన్నపురెడ్డిపల్లి,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని.అన్నపురెడ్డిపల్లిలోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి దేవాలయం విద్యుత్తు దీపాల అలంకరణలతో శోభయామంగా ఉత్సవ వేడుకలకు ముస్తాబైంది.కాకతీయుల కాలంనాటి చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఈ పవిత్ర క్షేత్రంలో శివరాత్రి ఉత్సవాలు నేటి నుండి ఫిబ్రవరి 16 వరకు జరగనున్నాయి.కాకతీయ సామ్రాజ్య కాలంలో నిర్మితమైన ఆనాటి పురాతన చిన్న ఆలయంను పునః నిర్మించేందుకు గ్రామస్తుల సహకారంతో శివ భక్తుడు మరగాని శ్రీనివాసరావు పూనుకున్నారు.పచ్చని పైర్లు మధ్య ఎదురుగా అన్నదైవం ప్రాజెక్టు కలిగి ప్రకృతి రమణీయతను సంతరించుకొని. అత్యద్భుతంగా దర్శనమిస్తున్న ఆలయ నిర్మాణంకు దేవాదాయ ధర్మాదాయ శాఖ 13 లక్షలు రూపాయలు మంజూరు చేయగా సుమారు 1.5 కోట్లు వ్యయంతో నిర్మించారు. స్వయంభులింగంగా పరిగణించబడే మల్లికార్జున స్వామి. గర్భగుడిని 37 అడుగుల ఎత్తుగల మహా శివ లింగాకారంలో తీర్చిదిద్ది. 108 చిన్న చిన్న శివలింగాకారాలను చెక్కించారు. ఆలయ సందర్శణకు వచ్చిన భక్తులు. ఒక్కసారి ఆలయ ప్రదక్షిణ చేస్తే... 108 ప్రదక్షిణలు చేసిన పుణ్యఫలంగా భావిస్తారు.భక్తుల కోరికలు తీర్చే శక్తిగల దేవాలయంలో శ్రీ విఘ్నేశ్వరుడు, శ్రీ మల్లిఖార్జున స్వామి, శ్రీ భ్రమరాంబ అమ్మవారు. ప్రాంగణంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ కాలభైరవ స్వామి,నవగ్రహ మండపములు, యాగశాల, స్వామివారి పుష్కరిణి, కళ్యాణ మండపం సాంప్రదాయ బద్ధంగా నిర్మించబడింది. సువిశాలమైన ఆలయ ప్రాంగణంలోని కైలాస



శివపార్వతులు, దక్షిణామూర్తి,భక్తకన్నప్ప, భక్తమార్కండేయ, ఆంజనేయస్వామి,మహానంది విగ్రహములు భక్తులను ఆకర్షిస్తున్నాయి. దేవస్థానంకు విచ్చేయుచున్న భక్తులకు వసతి సౌకర్యమును ఆలయ నిర్వాహకులు కల్పిస్తున్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో మంగళ తోరణాలంకరణము, గ్రామ సంకీర్తనము, యాగశాల ప్రవేశం, కాలభైరవ పూజ, గణపతి పూజ, పుణ్యాహవచనము, దీక్షాధారణ, ధ్వజఆరోహణ, పంచగవ్యప్రాసన, వాస్తుహోమము, మండపారాధన, రుద్రాభిషేకములు, హోమాలు, కుంకుమార్చనలు, బలిహరణ గ్రామోత్సవం, ఆధ్యాత్మిక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని. భక్తుల రవాణా సౌకర్యార్థం ఆర్టీసీ సహకారంతో సత్తుపల్లి కొత్తగూడెం తిరువూరు ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేయడం జరిగిందని.దేవాదాయశాఖ నిర్వహకులు తెలియజేశారు.

# కార్పొరేటర్ కిడ్నాప్...

**- ఎత్తుకెళ్లిన అధికార పార్టీ నాయకులు...**

**- నిరసన తెలిపిన మాజీమంత్రి వనమా**

**కొత్తగూడెం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**



ఎలాగైనా సరే కొత్తగూడెం మేయర్ చేస్తానని దక్కించుకోవాలని దురుద్దేశంతో అధికార పార్టీ నాయకులు ఇంతటి దారుణానికి ఒడిగడతారని అనుకోలేదని మాజీ మంత్రి వర్మ వెంకటేశ్వరరావు ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ తరఫున 32వ డివిజన్ నుండి ఘన విజయం సాధించిన కార్పొరేటర్ గూగుల్లో రాంబాబును అధికార పార్టీ నాయకులు కిడ్నాప్ చేసిన విషయం కలకలం రేపుతోంది. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన 32వ డివిజన్ కార్పొరేటర్ గుగులోత్ రాంబాబును వనమా ఇంటి వద్ద ఉండగా బలవంతంగా కాంగ్రెస్ పార్టీ వారు కిడ్నాప్ చేసి ఎత్తుకొని వెళ్లారు. దీనిని నిరసిస్తూ మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు 32వ డివిజన్ కార్పొరేటర్ గుగులోత్ రాంబాబు ఇంటి వద్ద ధర్నా నిర్వహిస్తున్నారు. వెంటనే రాంబాబును విడుదల చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ ఆందోళన చేపడుతుందని వనమా హెచ్చరించారు. తన భర్తను వెంటనే విడుదల చేయాలని రాంబాబు సతీమణి నాగమణి డిమాండ్ చేశారు.

## ఈ విజయాన్ని ప్రజలకు అంకితం చేస్తున్నాం

**- కొత్తగూడెం గడ్డ ప్రతిఘటన పోరాటానికి ప్రతీక**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**



కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు సారాధ్యంలో కొత్తగూడెం కార్పొరేషన్ లో సిపిఐ ఘనవిజయం సాధించిందని ఈ విజయాన్ని కార్పొరేషన్ ప్రజలకు అంకితం చేస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... టిడిపితో కలిసి మొత్తం 57 స్థానాల్లో పోటీ చేయగా 22 స్థానాల్లో విజయం సాధించామని ఎనిమిది స్థానాల్లో స్వల్ప తీగలతో ఓడిపోయామని అన్నారు అన్ని పార్టీల కంటే ఎక్కువ ఓట్లను సిపిఐ సాధించుకుందని ప్రజల్లో ఉన్న శక్తిని తక్కువ అంచన వేసి మా ఆత్మగౌరవాన్ని మా గౌరవాన్ని దెబ్బతీయాలని అధికార పార్టీ చూడడం వల్లనే తాము ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చిందని అన్నారు శాసనసభ ఎన్నికల్లో ఇక్కడ మాకు అవకాశం ఇచ్చారని రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గెలుపు కోసం తామంతా పని చేశామని అదే ఐక్యతను కొనసాగించేందుకు తమ వైపు నుంచి ప్రయత్నం చేశామన్నారు కానీ మా బలాన్ని తక్కువ చేసి సీట్ల కేటాయింపులో అన్యాయం చేశారని అందుకోసమే ఇతర పార్టీలతో కలవకుండా ఒంటరిగా బరిలో ఉండాలని నిర్ణయించుకున్నామన్నారు కొత్తగూడెం కార్పొరేషన్ ను ఎమ్మెల్యే కూనమినేని సాధించిన నేపథ్యంలో రెండేళ్ల నుంచి నిజాయితీగా నిబద్ధతతో పనిచేసిన పాలనకు ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు మొన్న జరిగిన పంచాయతీ నేటి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కొత్తగూడెం గడ్డ ప్రతిఘటన పోరాటానికి ప్రజల చైతన్యానికి ప్రతీక అని అన్నారు అందుకే ఎర్రజెండా ఎగిరిందని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ ఈ విజయాన్ని ప్రజలకు అంకితం చేస్తున్నామని స్పష్టం చేశారు.



## మరింత బాధ్యత పెరిగింది...

**- ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు**

**- కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ బిఎస్ రావు**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**
ఇన్ని రోజులు వైద్య పరంగా ప్రజలకు సేవలు అందించానని, అదేవిధంగా కార్పొరేటర్ గా ఎన్నికైన తనపై మరింత బాధ్యత పెరిగిందని.. తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసిన డివిజన్ ప్రజలకు రుణపడి ఉంటానని ఆరవ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ భూక్య శ్రీనివాసరావు అలియాస్ డాక్టర్ బి.ఎస్.రావు అన్నారు. మొత్తం 60 డివిజన్లో అత్యధిక ఓట్లు సాధించిన వారిలో ఆయన రెండో స్థానంలో నిలిచారు ఆరవ డివిజన్ నుండి దారిలో ఉన్న ఆయనకు 608 ఓట్లు పోలయ్యాయి. ప్రజలు తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించాలని డివిజన్ అభివృద్ధి కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.




# కొత్తగూడెం "మేయర్" ఎవరు...?

**- కాంగ్రెస్ కా.. సిపిఐ కా...!!**

**- 22 స్థానాలతో రెండు పార్టీలు సమానం**

**- పొత్తులతో గద్దనెక్కేది ఎవరు..?**

**- ఉత్కంఠత రేపిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ**

**- సంబరాలు జరుపుకున్న కార్పొరేటర్లు**

**- కొలువుదీరనున్న కొత్త పాలకవర్గం**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**
నూతనంగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్కు తొలిసారిగా ఎన్నికలు ఈనెల 11వ తేదీన జరిగాయి. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించిన అధికారులు శుక్రవారం జిల్లా కేంద్రం సమీపంలోని పాల్వంచలో ఉన్న అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ మొత్తం 60 డివిజన్లో బరిలో ఉన్న అభ్యర్థులు సంబంధిత అధికారులు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో లెక్కింపును పూర్తి పారదర్శకంగా నిర్వహించారు. అయితే కౌంటింగ్ కేంద్రాల బయట ఉన్న ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు బరిలో ఉన్న అభ్యర్థుల కుటుంబ సభ్యులు అనుచరుల్లో భారీ ఉత్కంఠత నెలకొంది. ఒక్కో డివిజన్ నుండి అభ్యర్థుల ఫలితాలు వెలువడుతుండడంతో తమ అభిమాన నాయకులు, తాము మద్దతించినవారు ఫలితాలు ఎప్పుడు వస్తాయో అంటూ వెయ్యి కళ్ళతో నిరీక్షి ంచారు. ఫలితాలు రాగానే వెంటనే తమ ఆప్తులను ఆలింగనం చేసుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం నుండి ముగిసేంతవరకు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్వయంగా కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించడంతోపాటు జిల్లా వ్యాప్తంగా కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటు ఇల్లందు అశ్వారావుపేట మున్సిపాలిటీలో జరిగే కౌంటింగ్ ప్రక్రియను వెబ్కాస్టింగ్ ద్వారా పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. కొత్తగూడెం తో పాటు అశ్వరావుపేట ఇల్లందులో జరిగే కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎవరు ఘర్షణలు గొడవలు ఇవ్వకుండా పోలీసులు ఎక్కడికి అక్కడ ఆంక్షలు విధిస్తూ ముగ్గురు నలుగురు భూమికూడి ఉండకుండా చర్యలు చేపట్టారు. పాల్వంచలోని అనుభూతి ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు జరిగింది ఇందులో కాంగ్రెస్ పార్టీ 22 స్థానాలు, సిపిఐ 22 స్థానాలు టిఆర్ఎస్ 8 స్థానాలు ఇండిపెండెంట్లు ఆరు స్థానాలు, సిపిఎం బిజెపిలో చేరస్థానాలు తగ్గించుకున్నాయి. ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ సిపిఎం తో పొత్తు పెట్టుకుని పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ 22 స్థానాలు సిపిఎం ఒక స్థానాన్ని గెలుచుకుంది. దీంతో కాంగ్రెస్ పార్టీకి 23 స్థానాలు దక్కాయి.

### - డివిజన్ల వారీగా..

కాంగ్రెస్ పార్టీకి 2,3,5,6,8,9,15,19,22,23,25,26,28,33,36, 43,45,46,54,55,58,59 డివిజన్లు...సిపిఐ పార్టీకి 11,12,14,15,16,18,20,24,27,30,31,35,40, 41,44,47,49,50,52,53,56,57 డివిజన్లు..బిఆర్ఎస్ పార్టీకి 7,10,29,32,37,38,39,40 డివిజన్లు, ఇండిపెండెంట్ 1,13,34,42,48,51 డివిజన్లు, సిపిఎం 21వ డివిజన్, బీజేపీ 4వ డివిజన్ దక్కించుకున్నారు.

### - మేయర్ పదవి ఎవరికి..?

కొత్తగూడెం కార్పొరేషన్ తొలి మేయర్ పదవి ఎవరిని వరించనుంది అనే విషయం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. శుక్రవారం వెలువడిన ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే ఏ పార్టీకి ఎక్కువ మెజార్టీ రాలేదు అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు సిపిఐ సమానంగా 22 స్థానాలను దక్కించుకున్నాయి. అయితే ఎన్నికల బరిలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వేరువేరుగా సిపిఐ కాంగ్రెస్ పార్టీలు ఫలితాల అనంతరం పొత్తు పెట్టుకుని మేయర్ పదవిని దక్కించుకొని ఉన్నాయా లేక స్వతంత్ర అభ్యర్థులు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కలుపుకొని బరిలో ఉంటారా అనే విషయం తెలియాల్సి ఉంది.

### - 22 స్థానాలతో రెండు పార్టీలు సమానం

కొత్తగూడెం కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లో ఉన్నాయి అయితే సిపిఎం పొత్తుతో కాంగ్రెస్ పార్టీ బరిలో ఉండగా టిడిపి పొత్తుతో సిపిఐ బరిలో నిలిచింది ఈ రెండు పార్టీలకు సమానంగా 22 కార్పొరేట్ స్థానాలు దక్కాయి అయితే మేయర్ పదవి కోసం ఒంటరిగా పోటీ చేసిన ఈ రెండు పార్టీలు జంటగా కలిసి ఉంటాయా.. లేక ఎన్నికల బరిలో ఉన్నట్లే ఇక్కడ కూడా పొత్తులు కాకుండా ఎవరికి వారే తమ బలాబలాలు ప్రదర్శించుకుని ఇతర పార్టీల నుంచి కార్పొరేటర్లను తమ వైపు తిప్పుకుంటారా అనే విషయం తేలాల్సి ఉంది అయితే ఇప్పటికే ఈ రెండు పార్టీలు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఇతర పార్టీ నుంచి గెలిచిన వారితో పాటు స్వతంత్ర అభ్యర్థులను సైతం ఆకట్టుకునేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

### - చుక్కలు చూపించిన స్వతంత్ర అభ్యర్థులు...

ఆయా పార్టీల నుండి టికెట్లు ఆశించి బంగపడిన వారు తమ అనుచరులతో కలిసి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉండి వారు పోటీ చేసిన స్థానాల్లో అధికార ప్రతిపక్ష పార్టీలో నుండి బరిలో ఉన్న అభ్యర్థులకు చుక్కలు చూపించారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 1,13, 34, 42, 48, 51 డివిజన్లో స్వతంత్ర అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలుపొందారు. ఒకటో డివిజన్లో 76 ఓట్లు మెజార్టీతో, 13వ డివిషన్లో 35 ఓట్ల మెజార్టీతో, 34 డివిజన్లో 239 ఓట్ల మెజార్టీతో, 42వ డివిషన్లో 43 ఓట్ల మెజార్టీతో, 48వ డివిజన్లో 153 ఓట్ల మెజార్టీతో, 51 వ డివిజన్లో 163 ఓట్ల మెజార్టీతో తమ సమీప ప్రత్యర్థులను ఓడించి ఘనవిజయం సాధించారు. ఓటర్లు సైతం అధికార ప్రతిపక్ష పార్టీల ప్రలోభాల గురి కాకుండా ఎవరు ఉంటే తమ వార్డుల అభివృద్ధి చెందాయో గుర్తించి వారిని గెలిపించుకున్నారు. అందుకు నిదర్శనమే ఆరు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించిన తీరు అవగతం అవుతుంది.

### - కొలువుతీరునున్న కొత్త పాలకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ తొలి పాలకవర్గం కొలువుతీరే సమయం ఆసన్నమైంది శుక్రవారం జరిగిన ఎన్నికల ఫలితాల తర్వాత గెలిచిన అభ్యర్థులు కొత్త ఒక పాలకవర్గాన్ని ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది అయితే సిపిఐ, కాంగ్రెస్లకు సమానంగా 22 స్థానాలు దక్కడం, ఈ రెండు పార్టీలు కలిసి పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తాయా లేక వేరువేరుగా ఉండి టిఆర్ఎస్ స్వతంత్ర అభ్యర్థులను కలుపుకొని సిపిఐ లేక కాంగ్రెస్ ఈ రెండు పార్టీల్లో ఒకరు మేయర్ పదవిని దక్కించుకోనున్నారా అనే విషయం మరికొన్ని గంటల్లో తేలనుంది. నూతనంగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్కు తొలి పాలకవర్గం బాధ్యతలు చేపట్టను ఉండడంతో కొత్తగూడెం కార్పొరేషన్ కొత్త శోభను సంతరించుకోనుంది.

### - కొత్తగూడెం 60 డివిజన్లకు ఎన్నికల ఫలితాలు...

1వ డివిజన్ కార్పొరేటర్ గా సీరపు సుగుణ రెడ్డి (ఇండిపెండెంట్ 76 ఓట్ల మెజార్టీ) 2వ డివిజన్ కార్పొరేటర్ గా వి. భవిత (కాంగ్రెస్ 283 ఓట్లు మెజార్టీ)3వ డివిజన్ కార్పొరేటర్ గా గుగులోత్ శ్రీను (కాంగ్రెస్ 184 ఓట్ల మెజార్టీ)4వ డివిజన్ కార్పొరేటర్ గా చెరుకు భాగ్యలక్ష్మి (బీజేపీ 115 ఓట్ల మెజార్టీ) 5వ డివిజన్ కార్పొరేటర్ గా నూకల సరిత (కాంగ్రెస్ 226 ఓట్లు మెజార్టీ)6వ డివిజన్ కార్పొరేటర్ గా బీఎస్ రావు (కాంగ్రెస్ 608 ఓట్ల మెజారిటీతో విజయం) 7వ డివిజన్ కార్పొరేటర్ గా కాలేరు సింధు తపస్వి (టిఆర్ఎస్ పార్టీ 177 ఓట్ల మెజారిటీ)8వ డివిజన్ కార్పొరేటర్ గా సిరిపురపు లలిత కుమారి (కాంగ్రెస్ 274 ఓట్లు మెజార్టీ)9వ డివిజన్ కార్పొరేటర్ గా చెర్ప శాంత (కాంగ్రెస్ 95 ఓట్లు మెజార్టీ)10వ డివిజన్ కార్పొరేటర్ గా వేల్పుల వీరమ్మ (బిఆర్ఎస్ 263 ఓట్లు మెజార్టీ)11వ డివిజన్ కార్పొరేటర్ గా ఆకాంక్ష పదాల (సిపిఐ 29 ఓట్లు మెజార్టీ)12వ డివిజన్ కార్పొరేటర్ గా నాగలక్ష్మి మంద (సిపిఐ 81 ఓట్లు మెజార్టీ) 13వ డివిజన్ కార్పొరేటర్ గా తలుగు శాంత (ఇండిపెండెంట్ 35 ఓట్లు మెజార్టీ)14వ డివిజన్ కార్పొరేటర్ గా కూరపాటి సుధాకర్ రాజు (సిపిఐ 461 ఓట్లు మెజార్టీ)15వ డివిజన్ కార్పొరేటర్ గా ఆకునూరి సుప్రియ (కాంగ్రెస్ 134 ఓట్లు మెజార్టీ)16వ డివిజన్ కార్పొరేటర్ గా మునిగడప పద్మ (సిపిఐ 31 ఓట్లు మెజార్టీ) 17వ డివిజన్ కార్పొరేటర్ గా ఎర్రబెల్లి శంకర్ (సిపిఐ 117 ఓట్లు మెజార్టీ)18 వ డివిజన్ కార్పొరేటర్ గా కంచర్ల హిమశ్రీ (సిపిఐ 393 ఓట్లు మెజార్టీ)19వ డివిజన్ కార్పొరేటర్ గా కేతావత్ స్వప్న నాయక్ (కాంగ్రెస్ 367 ఓట్లు మెజార్టీ)20వ డివిజన్ కార్పొరేటర్ గా మూడు గణేష్ (సిపిఐ 277 ఓట్లు మెజార్టీ)21 డివిజన్ కార్పొరేటర్ గా శ్రావణి (సిపిఎం 333 ఓట్లు మెజార్టీ)22 డివిజన్ కార్పొరేటర్ గా లింగం పుష్పవతి (కాంగ్రెస్ 250 ఓట్లు మెజార్టీ)23వ డివిజన్ కార్పొరేటర్ గా బానోత్ అనిత (కాంగ్రెస్ 32 ఓట్లు మెజార్టీ)24 వ డివిజన్ కార్పొరేటర్ గా పొలుమూరి ధనలక్ష్మి (సిపిఐ 423 ఓట్లు మెజార్టీ)25వ డివిజన్ కార్పొరేటర్ గా కనుకుంట్ల శ్రీనివాస్ (కాంగ్రెస్ 295 ఓట్ల మెజార్టీ)26వ డివిజన్ కార్పొరేటర్ గా దుంపల రాజేశ్వరరావు (కాంగ్రెస్ 387 ఓట్లు మెజార్టీ)27వ డివిజన్ కార్పొరేటర్ గా మద్దెల హరిత (సిపిఐ 121 ఓట్లు మెజార్టీ)28వ డివిజన్ కార్పొరేటర్ గా జల్లి శ్రీలక్ష్మి (కాంగ్రెస్ 535 ఓట్ల మెజార్టీ)29వ డివిజన్ కార్పొరేటర్ గా మల్హోత్రా సాగర్ (బిఆర్ఎస్ 15 ఓట్ల మెజార్టీ)30 డివిజన్ కార్పొరేటర్ గా గుమ్మడెల్లి దర్గయ్య (సిపిఐ 121 ఓట్లు మెజార్టీ)31వ డివిజన్ కార్పొరేటర్ గా నూనావత్ శ్యామల (సిపిఐ 73 ఓట్ల మెజార్టీ)32వ డివిజన్ కార్పొరేటర్ గా గుగులోతు రాంబాబు (టిఆర్ఎస్ 332 ఓట్లు మెజార్టీ)33వ డివిజన్ కార్పొరేటర్ గా బానోత్ బాలు (కాంగ్రెస్ 83 ఓట్ల మెజార్టీ)34వ డివిజన్ కార్పొరేటర్ గా బట్టు విజయలక్ష్మి (ఇండిపెండెంట్ 239 మెజార్టీ)35వ డివిజన్ కార్పొరేటర్ గా నామా కీర్తి (సిపిఐ 161 ఓట్లు మెజార్టీ)36వ డివిజన్ కార్పొరేటర్ గా పైడిపల్లి జయలక్ష్మి (కాంగ్రెస్ 234 ఓట్లు మెజార్టీ)37వ డివిజన్ కార్పొరేటర్ గా మల్లెల స్వప్న కుమారి (బిఆర్ఎస్ 176 ఓట్లు మెజార్టీ)38వ డివిజన్ కార్పొరేటర్ గా బత్తుల మధుచంద్ (బిఆర్ఎస్ 15 ఓట్ల మెజార్టీ)39వ డివిజన్ కార్పొరేటర్ గా గుణ చరిత గోవాడ (టిఆర్ఎస్ 396 ఓట్లు మెజార్టీ)40 డివిజన్ కార్పొరేటర్ గా అడుసుమల్లి సాయిబాబా (సిపిఐ 41 ఓట్లు మెజార్టీ)41వ డివిజన్ కార్పొరేటర్ గా గొర్ల అన్నపూర్ణ (సిపిఐ 357 ఓట్లు మెజార్టీ)42 డివిజన్ కార్పొరేటర్ గా దున్నపోతుల మణి (ఇండిపెండెంట్ 43 ఓట్లు మెజార్టీ)43వ డివిజన్ కార్పొరేటర్ గా కాల్వ భాస్కరరావు (కాంగ్రెస్ 14 ఓట్లు మెజార్టీ)44వ డివిజన్ కార్పొరేటర్ గా వీసంశెట్టి విశ్వేశ్వరరావు (సిపిఐ 53 ఓట్లు మెజార్టీ)45వ డివిజన్ కార్పొరేటర్ గా దంతెబోయిన నరేష్ (కాంగ్రెస్ 758 ఓట్లు మెజార్టీ)46వ డివిజన్ కార్పొరేటర్ గా కొత్వాల విమలాదేవి (కాంగ్రెస్ 442 ఓట్లు మెజార్టీ)47వ డివిజన్ కార్పొరేటర్ గా గుర్రం వెంకటేశ్వర్లు (సిపిఐ 117 ఓట్లు మెజార్టీ)48వ డివిజన్ కార్పొరేటర్ గా ధర్మసోత్ నరేష్ (ఇండిపెండెంట్ 153 ఓట్లు మెజార్టీ)49వ డివిజన్ కార్పొరేటర్ గా బోయిన విజయ్ కుమార్ (సిపిఐ 439 ఓట్లు మెజార్టీ)50వ డివిజన్ కార్పొరేటర్ గా దాసరి శ్రీనివాస్ (సిపిఐ 531 ఓట్లు మెజార్టీ)51వ డివిజన్ కార్పొరేటర్ గా కంభంపాటి దుర్గాప్రసాద్ (ఇండిపెండెంట్ 163 ఓట్లు మెజార్టీ)52వ డివిజన్ కార్పొరేటర్ గా భానోత్ కళావతి (సిపిఐ 202 ఓట్లు మెజార్టీ)53వ డివిజన్ కార్పొరేటర్ గా బండి నరసింహారావు (సిపిఐ 53 ఓట్లు మెజార్టీ)54వ డివిజన్ కార్పొరేటర్ గా రాజనళిని జయంతి తొగరు (కాంగ్రెస్ 77 ఓట్లు మెజార్టీ) 55వ డివిజన్ కార్పొరేటర్ గా సింగర హరిహరన్ (కాంగ్రెస్ 173 ఓట్లు మెజార్టీ)56వ డివిజన్ కార్పొరేటర్ గా గద్దం శాంతి ప్రియ (సిపిఐ 84 ఓట్లు మెజార్టీ)57వ డివిజన్ కార్పొరేటర్ గా సాహెరా మహమ్మద్ (సిపిఐ 421 ఓట్లు మెజార్టీ)58వ డివిజన్ కార్పొరేటర్ గా మహమ్మద్ దావూద్ (కాంగ్రెస్ 317 ఓట్లు మెజార్టీ)59వ డివిజన్ కార్పొరేటర్ గా రావి రాంబాబు (కాంగ్రెస్ 362 ఓట్లు మెజార్టీ)60వ డివిజన్ కార్పొరేటర్ గా బీమా శ్రీవల్లి (టిఆర్ఎస్ 434 ఓట్లు మెజార్టీ)

# అభివృద్ధి హామీకి పట్టం కట్టిన మధిర ప్రజలు

**- అన్ని తానై నడిపించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
**- 21 స్థానాల్లో కాంగ్రెస్ కూటమి విజయం**
**- ఒక స్థానానికి పరిమితమైన బిఆర్ఎస్**
**- అంబరాన్నంటిన విజయోత్సవ వేడుకలు**



మధిర ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



మధిర మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో ప్రజలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇచ్చిన అభివృద్ధి హామీకి ఆయనపై విశ్వసనీయతకు మద్దతుగా నిలిచారు. మధిర తన ప్రాణమని, ప్రజా ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తున్న తనకు అవకాశం ఇవ్వండి మదిరను 50 ఏళ్ల భవిష్యత్తు లక్ష్యంగా అభివృద్ధి చేసి చూపిస్తానంటూ మధిర ప్రజలను తన ప్రచారంలో మున్సిపాలిటీకి అవకాశం కల్పించాలని అభ్యర్థించిన తీరు మధిర ప్రజల మద్దతు లభించింది. మధిర మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా ఆయన చేసిన ప్రచారం పోలింగ్ రోజు వ్యూహాత్మకమైన అడుగులు వేసి అభ్యర్థుల గెలుపుకు కీలకపాత్ర పోషించిన భట్టి విక్రమార్క రాజకీయాలలో తన చతురతకు మార్కుకు మున్సిపాలిటీ గెలుపునిదర్శనంగా నిలిచింది. మున్సిపాలిటీలో 22 వార్డులలో 19 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయగా 18 వార్డుల్లో విజయం సాధించింది. మిత్రపక్షం తెలుగుదేశం పార్టీ తనకు కేటాయించడం మూడు స్థానాల్లో విజయాన్ని అందుకుంది. కాగా ప్రతిపక్ష టిఆర్ఎస్ కూటమి లో టిఆర్ఎస్ 17 సిపిఎం మూడు సిపిఐ ఒకటి తెలుగుదేశం పార్టీ రెబల్ ఒక స్థానంలో బరిలో నిలిచాయి. టిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ వైవి అప్పారావు 19వ వార్డులో గెలుపొంది కూటమికి ఒక స్థానంలో విజయాన్నందించాడు. టిఆర్ఎస్ పార్టీ కూటమి అభ్యర్థులు బరిలో నిలిచిన 8 స్థానాలు మినహా అన్ని స్థానాల్లో సాధారణ పోటీని ఇచ్చాయి. భారతీయ జనతా పార్టీ 20 స్థానాల్లో, జనసేన పార్టీ ఆరు స్థానాల్లో పోటీ చేసి డిపాజిట్లు కోల్పోయాయి.

## - ఏకపక్షంగా సాగిన ఓటింగ్

మధిర మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రధాన ప్రతిపక్షం టిఆర్ఎస్ కూటమి ప్రచారాలకు మాత్రమే హడావుడి చేసిన క్రమంలో ప్రజలను ఆకర్షించడంలో వైఫల్యం చెందారు. దీంతో కొన్ని వార్డుల్లో మినహా సిపిఐ సిపిఎం తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థులకు సంబంధించి గెలుపోటములపై బరిలో నిలిచిన అభ్యర్థులు మినహా నాయకులు కృషి చేయలేకపోవడం పరోక్షంగా కూటమికి పరాజయాన్ని మిగిల్చిందని చెప్పవచ్చు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ చైర్పర్సన్ అభ్యర్థిగా బరిలో నిలిచిన వేమిరెడ్డి లక్ష్మి తులసి మడుపల్లి లోని 5 6 7 వార్డుల్లో టిఆర్ఎస్ వామపక్ష కూటమి పోటీ ఇచ్చినట్లు ప్రచారం జరిగినప్పటికీ పోలింగ్ ప్రక్రియలో వెనుకబడడం తో అత్యధిక ఓటింగ్ నమోదైన ఈ మూడు వార్డుల్లో కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. చైర్పర్సన్ పీఠంపై నెలకొన్న రెడ్డి కమ్మ వైశ్య సామాజిక వర్గాల ఆసక్తి మధిర మున్సిపాలిటీ పీఠం జనరల్ మహిళకు కేటాయించబడడంతో ఈ పదవిపై ప్రస్తుతం కమ్మ రెడ్డి ఆర్యవైశ్య సామాజిక వర్గాలు తమ కేటాయించాలన్న పరోక్ష సమాలోచనలకు నాయకులు తెర లేపారు. ఈ స్థానాన్ని డిప్యూటీ సీఎం ప్రధాన అనుచరుడు గా ఉన్న జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుటుంబానికి ఇస్తారన్న ఆలోచనలకు బలం చేకూర్చే విధంగా స్వయంగా డిప్యూటీ సీఎం లక్ష్మి తులసితో నామినేషన్ వేయించడం, తీవ్ర వ్యతిరేక పరిస్థితులు నెలకొన్న మడుపల్లిలో ఆమె గెలుపుకు వ్యూహరచనలు చేయడంతో తప్పనిసరిగా చైర్పర్సన్ ఈమె అనే సంకేతాలు బలపడ్డాయి. అయితే తమ సామాజిక వర్గానికి ఇప్పటివరకు ఎటువంటి ప్రధాన ప్రోటోకాల్ పదవి దక్కలేదన్న అసంతృప్తిని కమ్మ సామాజిక వర్గం డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకురావడంతో, తమకు కూడా అవకాశం కల్పించాలని పట్టణంలో అధిక సంఖ్యాకులుగా ఉన్న ఆర్యవైశ్యులు పరోక్షంగా ప్రతిపాదనలు చేయడంతో ప్రస్తుతం అభ్యర్థి నిర్ణయం పై ఈ మూడు సామాజిక వర్గాలు ఆశతో ఎదురుచూస్తున్నాయి. తొలి తుది నిర్ణయం వేమిరెడ్డి లక్ష్మి తులసి కే ఉంటుందన్న ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఉంది. వైస్ చైర్ పర్సన్ పదవిని మిత్రపక్షం తెలుగుదేశం పార్టీకి కేటాయిస్తారన్న ముందస్తు అవగాహనాల నేపథ్యంలో వైస్ చైర్ పర్సన్ కమ్మ సామాజిక వర్గానికి దక్కే అవకాశం ఉంది. మొత్తం 10 మంది మహిళలకు కాంగ్రెస్ కూటమి అవకాశం కల్పించగా, అందరూ విజేతలుగా నిలవడం గమనార్హం.

## - గెలుపొందిన అభ్యర్థులు వీరే

మధిర మున్సిపాలిటీమొత్తం వార్డులు..22కాంగ్రెస్ కూటమి.. 21 (18+3టీడీపీ)బిఆర్ఎస్..011 దోర్నాల శిరీష 2 బాణావత్ వెంకట రమణ 3 బెజ్జం రాజు 4 సామినేని సుజాత 5 పిల్లి సునీత కాంగ్రెస్6 వేమిరెడ్డి లక్ష్మి తులసి 7 శీలం నర్సిరెడ్డి 8 యన్నం కోటేశ్వరరావు 9 ఎర్రందాసు చారులత 10 బోడెపూడి రేవతి (టిడిపి)11 గద్దల మాధురి 12 మోదుగు నాగలక్ష్మి 13 షేక్ రసీద్దీన్ 14 శ్రీపాలశెట్టి వెంకట్రావు 15 నకిరికంటి రాజేశ్వరి 16 వంకాయలపాటి నాగేశ్వరరావు (టీడీపీ)17 ములకలపల్లి వినయ్ కుమార్ (టిడిపి)18 కోనధనికుమార్ 19 యన్నంశెట్టి అప్పారావు ( బిఆర్ఎస్ )20 బొల్లెద్దు విజయకుమారి 21 రంగా రూప 22.. ధార నాగరాజు







# 16న చైర్ పర్సన్ ఎన్నిక ప్రక్రియ

మధిర ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

మధిర మున్సిపాలిటీకి నూతన పాలక వర్గం ఎన్నికలకు సంబంధించి కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 16న సోమవారం ఉదయం 11 గంటలకు ఎన్నికైన కొత్త కౌన్సిలర్లతో పదవి స్వీకార ప్రమాణం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ ల ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఐదు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ

**- బందోబస్తు విధులను విజయవంతం చేసిన**


**పోలీసులను అభినంధించిన సీపీ**





ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:


ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా ముగిసిందని పోలీసు కమిషనర్ సునీల్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరం నుంచే భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషిధించామని తెలిపారు. సెక్షన్ 163 తీవిళీళీ అమల్లో ఉన్నందున ఎలాంటి విజయోత్సవాలు, ర్యాలీలు, బాణాసంచా కాల్చడం, డీజే వినియోగం, బైక్ ర్యాలీలు, ఇతర ర్యాలీలతో పాటు, గుంపులుగా తిరగడం నిషేధించామన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతి అంశంలోనూ అప్రమత్తంగా ఉండి,ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం, శాంతిభద్రతలను కాపాడుకోవడంలో అత్యంత అంకితభావం, వృత్తి నైపుణ్యంతో తమ బందోబస్తు విధులను నిర్వర్తించిన అన్ని యూనిట్ ఆఫీసర్లను, పోలీస్, హోంగార్డ్ సిబ్బందిని ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించారు.




# మధిర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అభివృద్ధి

**- భట్టివిక్రమార్కపై విశ్వాసానికి నాంది ఈ విజయం**
**- విలేకరుల సమావేశంలో రాయల, కొండబాల, వాసిరెడ్డి రామనాథం**

మధిర ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



మధిర మున్సిపాలిటీ ఎన్నికలలో మధిర మున్సిపాలిటీ ప్రజలు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కపై విశ్వాసాన్ని నమ్మకాన్ని మరో మారు ప్రకటించారని మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం విలేకరులతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మధిర మున్సిపాలిటీలో ఇప్పటికే రూ 650 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని, రానున్న రోజుల్లో సుమారు 1000 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్నారన్నారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తయారు చేస్తున్న సందర్భంగా జరిగిన మధిర మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులలో 21 వార్డులలో కాంగ్రెస్ పార్టీ కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగరేశారని ఈ వీడియో భట్టి విక్రమార్క కు ప్రజలు అందించిన కానుకగా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మధిర పై డిప్యూటీ సీఎంకు ఉన్న ప్రేమ అభిమానాలకు వారు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మధిర ప్రజలు సంపూర్ణంగా మద్దతు తెలిపి 21 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం దగ్గర నుండి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యూహాత్మకంగా అడుగుల వేస్తూ ప్రత్యర్థి పార్టీలకు అందనంతగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారని వారు తెలిపారు. బట్టి అంటేనే అభివృద్ధిని అభివృద్ధిని మధిర ప్రజలు కోరుకున్నారని వారు తెలిపారు. నూతన పాలక మండలి ఆధ్వర్యంలో మధిర మున్సిపాలిటీలో మధిర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు అదేవిధంగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు వారి విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తరపున వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా జాతరకు ముస్తాబైన వల్లాపురం మల్లికార్జున స్వామి దేవాలయం

**ముదిగొండ ప్రభాతవార్త :** ముదిగొండ మండలం వల్లాపురం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జాతరకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి, ప్రత్యేక పూజా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు జాతర వైభవంగా నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం, మహామంగళహారతి, జాగరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తుల కోసం తాగునీరు, ప్రసాదం, పార్కింగ్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.జాతర రోజుల్లో పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అన్ని విధాలా సన్నాహాలు పూర్తి చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# ఇల్లందు "మకుటం".. కోరం కవచం

## - మున్సిపల్ పోరులో "హస్తం" సునామీ..
## - ప్రత్యర్థులు గల్లంతు..
## - ఎమ్మెల్యే కోరం కనకయ్య అప్రతిహత వ్యూహం
## - కోరం సురేందర్ మార్క్..

**ఇల్లందు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

ఇల్లందు గడ్డపై కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ విశ్వరూపాన్ని ప్రదర్శించింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేస్తూ, కోరం సురేందర్ క్షేత్రస్థాయి వ్యూహరచనతో కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మున్సిపాలిటీపై అజేయమైన విజయాన్ని నమోదు చేసింది. 24 వార్డులకు గాను ఏకంగా 19 వార్డులను కైవసం చేసుకొని మున్సిపల్ పీఠాన్ని "హస్తం" సొంతం చేసుకుంది.

## - వ్యూహకర్తగా కనకయ్య.. సేనాపతిగా సురేందర్

ఈ విజయం వెనుక ఎమ్మెల్యే కోరం కనకయ్య దూర దృష్టి, అభివృద్ధి మంత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికలో ఆయన చూపిన చొరవ, ప్రచారంలో ఆయన పలికిన అక్షరం ప్రజల్లోకి బలంగా వెళ్ళింది. మరోవైపు సీనియర్ నాయకుడు కోరం సురేందర్ ప్రతి వార్డులోనూ కార్యకర్తలను సమన్వయం చేస్తూ, ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చేసిన కృషితో ఇల్లందులో కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది.

## - విజయ దుందుభి మోగించిన అభ్యర్థులు

కాంగ్రెస్ ప్రభంజనంలో విపక్షాలు కొట్టుకుపోయాయి. 8వ వార్డులో రేఖ స్వరూప 444 ఓట్లు మెజార్టీతో ముందంజలో ఉన్నారు. అదేవిదంగా 4వ వార్డులో మహమ్మద్ కుష్బూ, 24వ వార్డులో చేనిగారపు శృతి తలా 425 ఓట్లతో తిరుగులేని విజయాన్ని సాధించారు. 17వ వార్డులో పెండేల రాజు (358), 14వ వార్డులో నిరుడు ఉపేంద్ర (306) భారీ మెజారిటీలతో విజయం సాధించి ఎమ్మెల్యే కోరం కనకయ్య నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. దొడ్డ కిరణ్ మిత్ర, అజ్మీరా వంశీ, చిల్లా విజయ భారతి, రాధ కమల్ కోరి, గోపగాని రాజు, గందె పద్మ, మెరుగు కార్తీక్, మొగిలి లక్షి ్మ, రంప రమ్య, సోని భాయి కోరి, ఉల్లింగ విజయలక్షి ్మ, మహమ్మద్ జాఫర్, నీలాపు రమేష్, కొండపల్లి సరిత వంటి హేమాహేమీల గెలుపుతో కాంగ్రెస్ సంబురాల్లో మునిగిపోయింది.



## - నేతల అభినందనలు శ్రేణుల ఉత్సాహం

విజయం సాధించిన నూతన కౌన్సిలర్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య, సీనియర్ నాయకులు కోరం సురేందర్, మాజీ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు హృదయపూర్వకంగా అభినందించారు. కాంగ్రెస్ 19, బిఆర్ఎస్ 03 స్వతంత్రులు 02 వార్డులలో గెలవడంతో చైర్మన్ పీఠం కాంగ్రెస్ కు ఖాయమనేది స్పష్టమైంది. పట్టణమంతా గులాబీ రంగు వెలవెలబోగా, హస్తం పార్టీ రంగులతో పండుగ వాతావరణం నెలకొంది. "ఇది ఇల్లందు పురోగతికి ప్రజలు వేసిన ఓటు. కోరం కనకయ్య నాయకత్వంలో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం. కార్యకర్తల కష్టానికి దక్కిన ఫలితమని కోరం సురేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు.







# పాత పాల్వంచలో మరోసారి సత్తా చాటిన కొత్వాల



## – మాజీ మంత్రి వనమా వర్సెస్ కొత్వాలలో కొత్వాలకే విజయం

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో పాత పాల్వంచలో కొత్వాల తన సత్తా నిరూపించారు. ఈ నెల 11 తేదీన జరిగిన ఎన్నికల్లో పాల్వంచ 46 వ డివిజన్ కొత్వాల సతీమణి విమలా దేవి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా పోటీ చేశారు. శుక్రవారం జరిగిన కౌంటింగ్ లో ఆమె తన సమీప ప్రత్యర్థి సిపిఐ అభ్యర్థిని మహ్మద్ జిలానీ బేగం పై 442 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థిని విమలాదేవి కి 1005 ఓట్లు రాగా సిపిఐ అభ్యర్థి మొహ్మద్ జిలానీ బేగంకి 563 ఓట్లు, తీళీళీ అభ్యర్థిని పరిటాల శ్రీలతకి 367 ఓట్లు వచ్చి మూడవ స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో కొత్వాల మేన మామ, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఆయన కుమారులు వనమా రాఘవేంద్ర రావు, వనమా రామక్రిష్ణ కుటుంబసభ్యులు కొత్వాల కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా విశేషంగా ప్రచారం గావించినప్పటికీ కొత్వాల కే గెలుపు వరించింది.

## – పాల్వంచలో కొత్వాల విమలాదేవిల విజయోత్సవం...

46వ డివిజన్ నుండి విజయం సాధించిన కొత్వాల విమలాదేవి, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనుబోస్ కళాశాల కౌంటింగ్ కేంద్రం నుండి పాత పాల్వంచలోని వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మిత్రులు కొత్వాల అభిమానులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా...

## – సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీలో ఎగిరిన కాంగ్రెస్ జెండా...
## – సత్తుపల్లిలో 17, కల్లూరులో 12 వార్డులు కాంగ్రెస్ కైవసం...

**సత్తుపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**

సత్తుపల్లి నియోజకవర్గం లో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పీఠం దక్కించుకొని రెండు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరేసింది. సత్తుపల్లి సెంట్ మేరీస్ స్కూల్లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్లో రెండు రౌండ్లు 23 టేబుల్స్ ఏర్పాటు చేసి కమిషనర్ కే నరసింహా ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ ఓట్ల లెక్కింపు సాయంత్రం నాలుగు గంటలకల్లా ఫలితాలు పూర్తిస్థాయిలో వచ్చేసాయి. పలు వార్డులలో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల మధ్య నువ్వా నేనా అన్నట్టు కౌంటింగ్ ఫలితాలు కొన సాగాయి. సత్తుపల్లి మున్సిపాలిటీలో 23 వార్డులు గాను, 17 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకోగా, 6 వార్డులు బిఆర్ఎస్ పార్టీ ఖాతాలో జమ చేసుకుంది.

## – కాంగ్రెస్ లోగెలుపొందిన అభ్యర్థులు....



ఒకటో వార్డు మట్టప్రసాద్ సమీప అభ్యర్థి మీద 200 ఓట్లు మెజార్టీ, మూడో వార్డు బొంతు సుమలత సమీప అభ్యర్థి మీద 262 ఓట్ల మెజార్టీ, నాలుగో వార్డ్ గ్రాండ్ మోలాలి 53 ఓట్లు మెజార్టీ, ఐదో వార్డు షేక్ అక్కింపాషా 80 ఓట్ల మెజార్టీ, ఆరో వార్డు తోట సుజాలారాణి 241 ఓట్లు మెజార్టీ, ఏడో వార్డు మహమ్మద్ నసీం 25 ఓట్ల మెజార్టీ, ఎనిమిదవ వార్డు బండారు శరత్ చంద్ర 305 ఓట్లు మెజార్టీ, తొమ్మిదో వార్డు జగన్నాథం శీను 260 ఓట్లు మెజార్టీ, పదో వార్డు మట్ట దేవ జ్యోతి 336 ఓట్లు మెజార్టీ, 13వ వార్డు ఉప్పు నాగమణి 277ఓట్లు మెజార్టీ, 15వ వార్డు దూదిపాల రాంబాబు 60 ఓట్ల మెజార్టీ, 16వ వార్డు జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఏడు ఓట్ల మెజార్టీ, 18వ వార్డు పరసా మానస 90 ఓట్లు మెజార్టీ, 19వ వార్డు కర్నాటి విజయ కుమారి 265 ఓట్లు మెజార్టీ, 21 వ వార్డు మందపాటి ప్రభాకర్ రెడ్డి 55 ఓట్లు మెజార్టీ, 22వ వార్డు మహమ్మద్ రెహనా బేగం 280 ఓట్లు మెజార్టీ, ఇరువాడ అపర్ణ 47 ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు.

## – బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన అభ్యర్థులు...



రెండో వార్డ్ వీరపునేని రాధిక సమీప అభ్యర్థి మీద 104 ఓట్ల మెజార్టీ, 11వ వార్డు జాన్ మహమ్మద్ మిర్జా 45 ఓట్ల మెజార్టీ, 12వ వార్డు జొన్నలగడ్డ లత 140 ఓట్ల మెజార్టీ, 14వ వార్డు కూచంపూడి.మహేష్ 94 ఓట్ల మెజార్టీ, 17వ వార్డు కొత్తూరు తులసి 120 ఓట్లు మెజార్టీ, 20వ వార్డు బెల్లంకొండ రాము 180 ఓట్లు మెజార్టీ, తో గెలుపొందారు. నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు అత్యధిక ఓట్ల మెజార్టీతో అభ్యర్థులను గెలిపించి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీకి దక్కించినందుకు గాను రెండు మున్సిపాలిటీలకు చెందిన ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మెచ్చుకొని, జిల్లాలోని మంత్రులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదం వైపు నడిపిస్తున్నందుకు గాను అభివృద్ధికి పై రెండు మున్సిపాలిటీకి చెందిన ప్రజలు పట్టం కట్టారని ఈ సందర్భంగా పేరుపేరునా ఓటర్లకుఎమ్మెల్యే దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. పై రెండు మున్సిపాలిటీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మున్సిపాలిటీలోని ప్రజలకు హామీ ఇచ్చారు.

# కల్లూరు మున్సిపల్ గడ్డపై కాంగ్రెస్ జెండా...




## – కాంగ్రెస్ 12 వార్డులు, బిఆర్ఎస్ 7వార్డులు...
## – కాంగ్రెస్‌కు దక్కిన తొలి మున్సిపల్ పీఠం...

**సత్తుపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** కల్లూరు మున్సిపాలిటీ లోని 20 వార్డులకు జరిగిన ఎన్నికల్లో శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో 12 వార్డులు కాంగ్రెస్ కైవాసం చేసుకొని తొలి చైర్మన్ పీఠం దక్కించుకొని చరిత్ర సృష్టించింది. సమీప బిఆర్ఎస్ అభ్యర్థులను మట్టి కరిపించి తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ పీఠాన్ని దక్కించుకుంది. ఎస్టి జనరల్ కేటాయించిన చైర్మన్ గిరి పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్యానల్ రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాల్లో మునిగి తేలారు.

## – గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థులు...

ఒకటో వార్డులో జిల్లెల్ల స్వాతి సమీప అభ్యర్థి పై 90 ఓట్ల మెజార్టీ, రెండో వార్డు బీరెల్లి మాధవరావు 137 ఓట్లు మెజార్టీ, మూడో వార్డు దాసరి సుధారాణి ఏడు ఓట్లు మెజార్టీ, నాలుగో వార్డ్ భూక్య రాంబాబు 115 ఓట్లు మెజార్టీ, ఐదో వార్డ్ సేలం కోటేశ్వరి 232 ఓట్ల మెజార్టీ, ఆరో వార్డు బానోతు మారోని 246 ఓట్లు మెజార్టీ, ఏడో వాడు ధారావత్ మోహన్ నాయక్ 4 ఓట్లు మెజార్టీ, పదో వార్డు పెద్ద బోయిన లక్షి ్మనరసింహారావు 42 ఓట్లు మెజార్టీ, 11వ వార్డు కృష్ణం శెట్టి లక్షి ్మ 51 ఓట్ల మెజార్టీ, 15వ వార్డు యాస నాగమణి 76 ఓట్ల మెజారిటీ, 19వ వార్డు ఖమ్మంపాటి రాధా 119 ఓట్లుమెజార్టీ, 20వ వార్డు గుండ్ల పుల్లారావు 32 ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు.

## – బి ఆర్ ఎస్ నుంచి గెలుపొందిన అభ్యర్థులు...


ఎనిమిదో వార్డ్ లక్కినేని రఘు సమీప అభ్యర్థిపై 96 ఓట్ల మెజార్టీ, తొమ్మిదో వార్డు కళ్యాణపు నవ్య 41 ఓట్లు మెజార్టీ, 12వ వార్డు మహమ్మద్ ఇస్మాయిల్ 99 ఓట్ల మెజార్టీ, 13వ వార్డు దారాల చిన్న లక్షి ్మ 52 ఓట్ల మెజార్టీ, 14వ వార్డు సైఆత్ రేష్మ 181 ఓట్లు మెజార్టీ, 17 అవార్డు కనపర్తి శ్యామల 24 ఓట్ల మెజార్టీ, 18 వ వార్డు పెడకంటి కృష్ణయ్య 66 ఓట్ల మెజార్టీ ఓట్లతోగెలుపొందారు. పై గెలుపొందిన ఇరు పార్టీలకు చెందిన అభ్యర్థులు ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

## - ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో 17 వార్డులు కైవసం చేసుకొని విజయపుధంకా మోగించిన కాంగ్రెస్ ఫలితాల అనంతరం పట్టణంలో విజయోత్సవ ర్యాలీతో చేశారు. మొత్తం 22 వార్డులకు గాను 1,2,3,4,5,6,8,9,10,11,12,13,15,16,18,20,22 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. ఈ నేపథ్యంలో గెలిచిన అభ్యర్థు!!తో కలిసి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పట్టణ పురవీధుల్లో విజయోత్సవ ర్యాలీ జరిపారు. బాణసంచా, డప్పువాయిద్యాలు, తీన్మార్ నృత్యాలతో పట్టణ పురవీధులలో కాంగ్రెస్



నాయకులు సంబరాలు చేసుకున్నారు. విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్‌ల గెలుపుకోసం శ్రమించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# డివిజన్ ప్రజలకు రుణపడి ఉంటా

## - గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: ఆకాంక్ష




**కొత్తగూడెం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**



పట్టభద్రురాలైన తనకు 11వ డివిజన్ ప్రజలు ఆప్యాయంగా ఆదరించి ఓట్లు వేసి అఖండ మెజార్టీతో కార్పొరేటర్ గా గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటారని 11వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ పడాల ఆకాంక్ష అన్నారు. ఓట్లు వేసిన డివిజన్ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కూనవేని సాంబశివరావు ఆశీస్సులతో తన తండ్రి పడాల భవాని రాజకీయ అనుభవంతో బరిలో నిలిచిన తనను ప్రతి ఒక్కరు తమ ఆడబిడ్డగా ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. డివిజన్ అభివృద్ధికి తర వంతు కృషి చేస్తానని, తనపై నమ్మకంతో ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి తాను రుణపడి ఉంటానని, కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపించి నంబర్ వన్ స్థానంలో నిలబెడతానని అన్నారు.

# ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు..

## - 14వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ కూరపాటి సుధాకర్‌రాజు



**కొత్తగూడెం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**



నాపై నమ్మకంతో ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన 14వ డివిజన్ ఓటర్లందరికి రుణపడి ఉంటానని 14వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ కూరపాటి సుధాకర్ రాజు డివిజన్ ఓటర్లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోనే 14వ డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ నెంబర్ వన్ డివిజన్ గా నిలబెట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతగా పని చేస్తానని అన్నారు. మీ అందరి కోసం ఒక సైనికుడిలా పని చేస్తానని, ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడిచి డివిజన్ ను మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు.

# పేట మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

## - రెండు వార్డు తో సరిపెట్టుకున్న బిఆరఎస్

## - ఒక వార్డు దక్కించుకున్న బిజెపి

## - ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థుల విజయం

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఎంతో ఉత్కంఠంగా సాగిన పుర ఎన్నికల్లో మొత్తం 22 వార్డులకు గాను 17 స్థానాలను కాంగ్రెస్ అభ్యర్థులు గెలుచుకోగా 7,14 వార్డుల్లో బి ఆరఎస్ అభ్యర్థులు, 17 వ వార్డు బిజెపి అభ్యర్థి, 19,21 వార్డులు స్వతంత్రులు విజయం సాధించడం జరిగింది. గెలిచిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి దేరంగుల ప్రసాద్ 434 ఓట్లు సాధించి 267 ఓట్లు మెజార్టీతో బిఆరఎస్ అభ్యర్థి ఆరేపల్లి రాంబాబుపై గెలుపొందారు. 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని దగ్గుమల్లి మోనిక 465 ఓట్లు సాధించి 341 ఓట్ల మెజార్టీతో, 3వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చిన్నంశెట్టి శ్రీను 467 ఓట్లు సాధించి 313 ఓట్ల మెజార్టీతో, 4వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిని కట్ట సింధూజ 333 ఓట్లు సాధించి 192 మెజార్టీతో, 5వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని కొట్టే నాగసునీత 263 ఓట్లు సాధించి 34 ఓట్ల మెజార్టీతో, 6వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని జూపల్లి శశికళ 350 ఓట్లు సాధించి 150 ఓట్ల మెజార్టీతో, 7వ వార్డులో ఆరఎస్ అభ్యర్థి కొల్లి రవికిరణ్ 267 ఓట్లు సాధించి 18 ఓట్ల మెజార్టీతో, 8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్దిని షేక్ రెహానా 309 ఓట్లు సాధించి 11ఓట్ల మెజార్టీతో, 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్దిని కారం కనకదుర్గ 458 ఓట్లు సాధించి 373 ఓట్ల మెజార్టీతో, 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్ది మిండ హరిబాబు 478 ఓట్లు సాధించి 267 ఓట్ల మెజార్టీతో, 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్ది నార్లపాటి మహేష్ 390 ఓట్లు సాధించి 206 ఓట్ల మెజార్టీతో, 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్దిని అట్టం రమ్య 311 ఓట్లు సాధించి 165ఓట్ల మెజార్టీతో, 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్ది జూపల్లి రమేష్ 480 ఓట్లు సాధించి 313 ఓట్ల మెజార్టీతో, 14వ వార్డు బిఆరఎస్ అభ్యర్దిని ఉదయ జ్యోతి 302 ఓట్లు సాధించి 88 ఓట్ల మెజార్టీతో, 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్దిని మోర్లా రాజేశ్వరి 324 ఓట్లు సాధించి 64 ఓట్ల మెజార్టీతో, 16వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్దిని దండబత్తుల ఆదిలక్ష్మి 344 ఓట్లు సాధించి 175 ఓట్ల మెజార్టీతో, 17వ వార్డు బీజేపీ అభ్యర్దిని గుంటా గీత శ్రీ 258 ఓట్లు సాధించి 45 ఓట్ల మెజార్టీతో, 18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్ది తిరుమలశెట్టి వెంకన్న 325 ఓట్లు సాధించి 123 ఓట్ల మెజార్టీతో, 19వ వార్డులో స్వతంత్ర్య అభ్యర్థి జీనుగు రవీంద్ర 196 ఓట్లు సాధించి 15 ఓట్ల మెజార్టీతో, 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని షేక్ నూర్జహాన్ 363 ఓట్లు సాధించి 93 ఓట్ల మెజార్టీతో, 21వ వార్డు స్వతంత్ర్య అభ్యర్థిని నార్లపాటి మోనిక 261 ఓట్లు సాధించి 42 ఓట్ల మెజార్టీతో, 22వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి నార్లపాటి దివాకర్ 374 ఓట్లు సాధించి 59 ఓట్లు మెజార్టీ విజయం సాధించడం జరిగింది.



# మిండా హరిబాబు హాట్రిక్ విజయం

## - 2014 ఉప సర్పంచ్, 2018లో ఎంపిటిసిగా గెలుపు

## - 2026లో నూతన మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా విజయదుంధుభి

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**



రాజకీయాలలో ఓటమి ఎరుగని నాయకుడిగా యువ నాయకుడు మిండి హరిబాబు ప్రజా క్షేత్రంలో హాట్రిక్ విజయాలతో దూసుకుపోతున్నారు. మిండా హరి 2014లో పేరాయిగూడెం ఉప సర్పంచ్‌గా, 2018లో ఎంపిటిసిగా విజయం సాధించి ప్రజల మన్ననలు పొందారు. ఈ క్రమంలో తాజాగా అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల్లో 10వ వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున మిండా హరి బాబు ప్రత్యర్థులపై 300లకి పైగా మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ విజయోత్సవ సందర్భంలో తనకు మద్దతు ఇచ్చిన ప్రతి ఓటరికి, ప్రతి వార్డు సభ్యుడికి, తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మిండా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి ఓటు వేసిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం తనది మాత్రమే కాకుండా, తనను నమ్మిన ప్రతి ఒక్కరి విజయమని పేర్కొన్నారు. తనను ఎన్నుకున్న 10వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వార్డులో ఎవరికైనా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యత అని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నానని, వార్డు అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిజాయితీగా మరియు నిబద్ధతతో పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విజయం ద్వారా ప్రజలకు సేవ చేయడానికి మరింత బాధ్యతతో ముందుకు సాగుతానని తెలిపారు. మిగిలిన వార్డు కౌన్సిలర్ మెంబెర్స్ అందిరికీ అభినందనలు తెలియచేశారు.

# బిఆర్ఎస్ కంచుకోటకు బీటలు...

## - 25వ డివిజన్‌లో బిఆర్ఎస్‌పై కేకే గెలుపు..

## - వ్యూహరచనతో వరించిన అఖండ విజయం

## - అందర్నీ కలుపుకొని డివిజన్ అభివృద్ధి చేపడుతాను

## - ఓట్లు వేసిన అందరికి రుణపడి ఉంటాను : కేకే

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**





తొలిసారి కొత్తగూడెంలో తొలిసారి నిర్వహించిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఊహించని స్థాయిలో 25వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే శ్రీను అఖండ విజయం సాధించడం ఆనందంగా ఉందని డివిజన్ ప్రజలు పేర్కొన్నారు. కేకే శ్రీను తన రాజకీయ చాతుర్యంతో డివిజన్ లో ఉన్న మాజీ కౌన్సిలర్లను ముఖ్య నాయకులను కలుపుకొని పోతూ తన విజయానికి బాటలు వేసుకున్నాడు అనడంలో అతియోశక్తి లేదు. ముఖ్యంగా మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ మరియు తంగెళ్ల లక్ష్మణ్ ను కలుపుకొని పోటీలో తన రాజకీయ మార్క్ చూపించాడు అని అ ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నాడు. ప్రత్యర్థికి ఏ పవర్ హౌస్ బస్తీలో విపరీతమైన పట్టు ఉన్నప్పటికీ ఆ ప్రాంతం నుంచి ఓట్లు గండి కొట్టడంలో భారీ మెజార్టీతో కేకే శీను బయటపడ్డాడు. తన గెలుపుకు పనిచేసిన నాయకులకు మిత్రులకు, ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తలకు డివిజన్ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశాడు. డివిజన్ ప్రజలు అందించిన ఈ విజయాన్ని సద్వినియోగం చేసుకుంటూ డివిజన్లో ఉన్న సమస్యల పట్ల ప్రజాభిప్రాయం తీసుకుని అందర్నీ కలుపుకుంటూ డివిజన్ అభివృద్ధిని చేపడుతున్నానని వాగ్దానం చేశాడు. తనని నమ్మి టికెట్ ఇచ్చినా కాంగ్రెస్ పార్టీకి జిల్లా అధ్యక్షురాలకి అదేవిధంగా మంత్రివర్యులు లకు పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.

## ఘనంగా పోస్టల్ మెగా మేళా

పినపాక,(ప్రభాతవార్త),ఫిబ్రవరి 13:






పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ మెగా మేళా కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.గ్రామీణ ప్రజలకు పోస్టల్ సేవలను చేరువ చేయడం,కేంద్ర ప్రభుత్వ పొదుపు పథకాలపై అవగాహన కల్పించడం, ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంక్ సేవలను విస్తరించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమానికి ఖమ్మం గాంధీచౌక్ బ్రాంచ్ ఐపిపిబి మేనేజర్ శరత్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మణుగూరు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ రామ్మూర్తి , మణుగూరు సబ్ డివిజన్ మెయిల్ ఓవర్ సీల్ సత్యనారాయణ, మధు పాల్గొని పోస్టల్ శాఖ అందిస్తున్న సేవలపై ప్రజలకు తెలిపారు.గ్రామంలో పోస్టల్ సేవలను మరింత సమర్థంగా అందించేందుకు తీసుకుంటున్న చర్యలను వారు వివరించారు.ఈ సందర్భంగా సుకన్య సమృద్ధి యోజన,పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, రికరింగ్ డిపాజిట్ , సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ వంటి పొదుపు పథకాల ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు సుకన్య సమృద్ధి యోజనపై ఆసక్తి చూపారు.వృద్ధులు సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ గురించి వివరాలు తెలుసుకున్నారు. రైతులు,కూలీలు ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంక్ లతో నగదు జమ, ఉపసంహరణ,డబ్బు బదిలీ,బిల్ చెల్లింపుల వంటి సేవలను ఎలా వినియోగించుకోవాలో తెలియజేశారు.కార్యక్రమానికి స్థానిక బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ఐ సురేష్ హాజరై ప్రజలకు భద్రతా పరమైన సూచనలు చేశారు.పోస్టల్ అందించే ఇన్సూరెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇ బయ్యారం గ్రామ ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ పెద్దలు గంగిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని పోస్టల్ శాఖ అందిస్తున్న సేవలను అభినందించారు.ఈ మెగా మేళా సందర్భంగా అనేకమంది కొత్త ఖాతాలు ప్రారంభించడంతో పాటు పలు సేవలను వినియోగించుకున్నారు. గ్రామంలోనే పోస్టల్, బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండటం వల్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది దీక్షి తులు, సర్వేశ్వరరావు, పోస్టుమెన్ శ్రీనివాసరావు,అనిల్, ప్రసాద్,వారి, తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీ గ్రామాల్లో హెల్త్ క్యాంప్‌లు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:



మణుగూరు పీహెచ్ సీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలం లోని వలస ఆదివాసి గిరిజన గ్రామాలైన బుడుగుల, ఖమ్మం తోగు, బుగ్గ గ్రామాల్లో గృహ సందర్శన చేసి అన్ని జాతీయ కార్యక్రమాల పై సర్వే చేస్తూ, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం హెల్త్ క్యాంప్ నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చివరి రోజు అయిన స్పర్శ్ లేప్రోసి పై అవగాహన కల్పించి ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిశాంత్ రావు, డాక్టర్ సునీల్ , ఎస్ యూ వో వీరస్వామి ,హెచ్ ఈ పరంగిణీ, పీ హెచ్ ఎన్ సత్తెమ్మ, సూపర్ వైజర్ అనసూర్య, రాంప్రసాద్, కృష్ణ, సత్యనారాయణ, శ్రీకాంత్, సుజాత, ప్రియ భారతి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫౌండేషన్ ముఖ్యం

## పినపాక ఎమ్మెల్యే పాయం

**- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు**

మణుగూరు,(ప్రభాతవార్త), ఫిబ్రవరి 13:






విద్యార్థులకు చిన్ననాటి నుండే నాణ్యమైన విద్యతోపాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమాజం పట్ల అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణం లోని బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్ లో అంగరంగ వైభవంగా జరిగిన 13వ వార్షికోత్సవం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ తో కలిసి మాట్లాడుతూ ఏజన్సీ ఏరియాలో చిన్నారులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు చిన్ననాటి నుంచి విద్యతో పాటు సమాజం పట్ల అవగాహన పెంచాలని అలాంటి విద్య ను అందించే పాఠశాలకు అతిథిగా రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పి. నవీన్, స్కూల్ కరస్పాండెంట్ రాంబాబు, ప్రిన్సిపల్ రమాదేవి, గ్రీష్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రతిభా పాటవ పరీక్ష విజేతలు వీరే

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 13, ప్రభాత వార్త:




ఖమ్మం జిల్లా తెలుగు ఫోరం ఆధ్వర్యంలో స్థానిక రిక్కా బజార్ పాఠశాలలో నిర్వహించిన తెలుగు ప్రతిభాపాటవ జిల్లాస్థాయి పరీక్ష జరిగింది. తెలుగు ఫోరం జిల్లాఅధ్యక్షులు వై. దేవయ్య అధ్యక్షతలో జరిగిన ఈ పరీక్షలో 21 మండలాలకు చెందిన 37 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశ్నా పత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతా కన్నెగంటి వెంకటయ్య ఆవిష్కరించారు. ఈ ప్రతిభా పరీక్షలో విజేతలుగా జిల్లా మొదటి స్థానంలో మహేష్ నేలకొండపల్లి, యశ్వంతి ఎడవల్లి, ద్వితీయ స్థానంలో త్రివేణి బిల్లుపాడు, రెహాన్ ముదిగొండ, తృతీయ స్థానంలో విమల కిరణ్ సత్తుపల్లి నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి.డి ఎస్ వి రమణ, గౌరవ అధ్యక్షులు సీతారామారావు కోశాధికారి జై .నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు . నాగార్జున, ఉపాధ్యాయులు డాక్టర్ కోళ్ల వెంకటేశ్వర్లు, పురుషోత్తమరావు, గోపికృష్ణ, సుచరిత, సుజాత, సునంద దేవి, బ్రహ్మం ,రవి నాయక్, గోపమ్మ, రాధిక విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## అడవిని ధ్వంసం చేసిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

**- టీఎస్ ఏఫ్ డీసీ చైర్మన్ పొదేం వీరయ్యకు**

**మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి వినతి**

మణుగూరు, (ప్రభాతవార్త), ఫిబ్రవరి 13:



మణుగూరు మండలం గుట్టమల్లారం రథం గుట్ట ప్రాంతంలో ఇసుక లారీల కోసం అనధికార రోడ్డు నిర్మాణం చేసేందుకు పచ్చని అడవిని ధ్వంసం చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆధ్వర్యంలో సభ్యులు శుక్రవారం టీఎస్ ఎఫ్ డీసీ చైర్మన్ పొదేం వీరయ్యను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. మణుగూరులోని అటవీశాఖ అధికారులు ఇసుక ర్యాంపుల కోసం అనధికార రోడ్డు నిర్మాణాలు చేసి ఇసుక లారీల కోసం పచ్చని అడవిని ధ్వంసం చేసి భారీ చెట్లను తొలగించినట్లు, ఇసుక రైజింగ్ కాంట్రాక్టర్లతో అటవీ శాఖ అధికారులు కుమ్మక్కు అయి ఇష్టానుసారంగా భారీ చెట్లు నరికి రోడ్డు నిర్మించారని వారి అందరి పై చర్యలు తీసుకో వాలని వినతిపత్రం పేర్కొన్న ట్లు వారు తెలిపారు. అక్రమంగా అడవిని నాశనం చేసి రహదారి నిర్మాణం చేసి చిన్నరాయిగూడెం, కోడి ముత్తయ్య గుంపు ఇసుక ర్యాంపు ల కోసం మణుగూరు అటవీ డివిజన్ పరిధిలో, దాదాపు 5.కి.మీ పొడవు, 30 అడుగుల వెడల్పు గల రిజర్వ్ ఫారెస్ట్ భూమిని చట్టవిరుద్ధంగా తొలగించారని ఆయనకు వివరించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండీ షబానా, కోరి శ్యామల, దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, లక్కిం శెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

## టెల్సా ఆధ్వర్యంలో క్రీడా దుస్తుల పంపిణీ

పినపాక, (ప్రభాతవార్త), ఫిబ్రవరి 13:

మండల కేంద్రంలో గల జెడ్పిహెచ్ఎస్ పినపాక పాఠశాలకు టెల్సా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ తెలిపారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో సైతం రాణించాలనే ఉద్దేశంతో దాతల సహకారంతో దుస్తులు అందజేసినట్లు తెలిపారు.క్రీడలు శారీరక దృఢత్వం, నియమశీలత, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.పాఠశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబరచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.టెల్సా సంస్థ ప్రతినిధులకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిసి, ఎస్సీ నినాదానికే పట్టం

- అభ్యర్థులకు మడత వెంకట్ గౌడ్ అభినందనలు
- ఇల్లందు అభివృద్ధి కోసం ఐక్యంగా పోరాడాలి
- అవినీతి రహిత పాలనే లక్ష్యం

**ఇల్లందు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** ఇల్లందు పురపాలక ఎన్నికల్లో



అణగారిన వర్గాల గళం వినిపించి, విజయం సాధించిన అభ్యర్థులకు అభినందనల వెల్లువ కురుస్తోంది. మున్సిపల్ పరిధిలోని 6, 8, 13, 22, 24 వార్డుల్లో బిసి, ఎస్సీ వాదంతో బరిలోకి దిగి విజయం సాధించిన 1, 6, 8, 13, 17, 18, 22, 24 వార్డుల కౌన్సిలర్లు షేక్ సైదా మియా, రాధ కమల్ కోరి, రేఖ స్వరూప రవిశంకర్, దండు సారయ్య, పెండేల రాజు, పాబోలు స్వాతి మణికిరణ్, కొర్లపాటి శివ కిరణ్, చెనిగారపు శృతి రమేష్ లను బిసి తెలంగాణ జేఏసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్



ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ గెలుపు కేవలం అభ్యర్థులదే కాదని, బిసి, ఎస్సీ, మైనారిటీ వర్గాల ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. వార్డుల్లో తాము నిర్వహించిన ప్రచారం, సామాజిక వర్గాల చైతన్యం అభ్యర్థుల విజయానికి గట్టి ఊతమిచ్చిందని ఆయన విశ్లేషించారు. చైతన్య యాత్రకు దక్కిన ఫలితం అవినీతిని ఎదిరించే వారు, నిప్పులాంటి నిజాయితీ గల వ్యక్తులు కౌన్సిల్‌లో అడుగుపెట్టాలన్న ఆకాంక్షతో తాను నిర్వహించిన ఖిబిసి చైతన్య యాత్రఖి పూర్తిస్థాయిలో విజయవంతమైందని మడత వెంకట్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఈ ఫలితాలే దానికి నిదర్శనమని ఆయన అన్నారు. అభివృద్ధే పరమావధిగా సాగాలి. గెలిచిన అభ్యర్థులు కేవలం తమ వార్డులకే పరిమితం కాకుండా, ఇల్లందు పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని మడత సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులను సాధించి పట్టణ రూపురేఖలు మార్చాలి. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం అందుబాటులో ఉండాలి. కౌన్సిల్ వేదికగా ప్రజా పక్షాన గళం విప్పాలి అని తెలిపారు.


# మహాశివరాత్రి పర్వదినాన కోటిలింగాల జాతర ప్రారంభం

## డివిజన్లోనే అతిపెద్ద జాత ఇల్లందు డివిజన్ లోనే అతిపెద్ద జాతర

*కారేపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

సింగవేణి మండలంలో అతిపెద్ద రెండవ జాతరగా ప్రసిద్ధికెక్కిన కోటిలింగాల ఉత్సవాలు మహా శివరాత్రి సందర్భంగా ఆదివారం నుండి ప్రారంభం కానున్నది. స్వయంభువుడిగా పూజ లందుకుంటున్న శివుడు మహాశివరాత్రికి ముస్తాభౌతున్నాడు. అయితే ప్రతి సంవత్సర ఈ ఆలయానికి విచ్చేసిన భక్తులు తలస్నానాలు చేసుకునేందుకు నేడు బుగ్గవాగు ఎంతో ఉపయోగకరంగా మారింది. వాగులో కలువ తామర నారుకలు అల్లుకుని స్నానాలు చేయడానికి వీలులేకుండా ఉండగా వాటిని తొలగించడంతో ఆలయానికి విచ్చేసిన భక్తులకు స్నానాలకు ఇబ్బందులు లేకుండా మారాయి. ఇకపోతే ప్రధానంగా జాతర రోజున అనేక మంది భక్తులు తమ పెద్దలకు తర్పణాలు వదులుతారు మహాశివరాత్రికి మండలంలోని కోటిలిగాల శ్రీరామలింగేశ్వర ఆలయాలు ముస్తాభౌతున్నాయి. ప్రతి ఏదాది కోటిలింగాల్లో జరుగు జాతరకు చుట్టూ పక్కల మండలాల మంచి వేలాది మంది భక్తుల కాకతో ప్రాంతం శివనామస్మరణతో మారుమోగుతుంది. కోటిలింగాల ఏరువద్ద కాకతీయుల కాలం నుండి శివప్పుడు స్వయంభువుడిగా పేరొంది. కాండు ప్రాంగణంలో నాగేంద్రుడు ఆకృతులతో ప్రతిష్టించి జలయు విశేష్టతను ఇనుమడింపవేశారు. ఆలయ కమిటీ భక్తులు నిల్చోవటానికి చలువ పందిళ్ల వేశారు. ప్రతి సంవత్సరం శివరాత్రి రోజున ప్రారంభమైన ఈజాతర నిర్విరామంగా మూడు రోజుల పాటు కొనసాగుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా పోలంపల్లికి చెందిన గిరిజనులే తజాతరకు సయించించి ఏర్పాట్లను చేస్తున్నారు. ఈజాతరను తిలకించడానికి కాలేపల్లి కామేపల్లి, ఇల్లందు, లేకులపల్లి, బయ్యారం, గార్ల మండలాల నుంచి నేలాధి మంది భక్తులు తరలివస్తారు. కోటిలింగాలుగా ప్రసిద్ధి చెందిన ఈశైవక్షేతంలో భక్తులు సమీపంలోని బుగ్గవాగులో తలస్థానాలు ఆవరించి శివలింగాన్ని సందర్శిచుకోని ప్రత్యేక పూజలు నిర్వహించడం అనవాయితిగా వస్తుంది. ప్రతి సంవత్సరం భక్తుల రద్దీ వివరీతంగా పెరుగుతుండటంతో జాతరకు వచ్చే ప్రజలకు కమిటీ చేసే ఏర్పాట్లు ఇబ్బంది కరంగా మారాయి. శివరాత్రిరోజున వందలాధి వుంది భక్తులు ఎండలోనే నిల్చోని శివలింగాన్ని సుదర్శించాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఆలయ పరిసరాలలో సరైన ఖాళీ ప్రదేశం లేకపోవడంతో పాటు రహదారి సౌకర్యం అంతంతమాత్రంగానే ఉంది. భక్తులకు త్రాగు నీటినమస్య తలెత్తకుండా కమిటీ విస్తృతమైన చర్యలు చేపట్టారు అదే విధంగా కారేపల్లి, కాసేపల్లి మండలాల నుంచి వచ్చే ప్రజలు రోడ్డు మార్గం నుంచి కిలోమీటర్లకు పైగా కాలినడకన వచ్చి గుడికి చేరుకోవాల్సి ఉంటుంది. కోటిలింగాల చెక్ డాం పై నుండి నడవాలంటే ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీనికి సంబంధించి ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆలయానికి విచ్చేసే భక్తులకు శాశ్వత నీటి పరిష్కారం కావాలంటే గుడి వద్ద వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గుడి చుట్టూ రక్షణ వలయాలు ఉంటే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. రాత్రి సమయాల్లో విద్యుత్ వెలుగులు ఉండేలా శాశ్వత ప్రాతిపదికపై లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు కారేపల్లి మండలాల నుంచి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలక్కుండా బీటీ నిర్మాణం చిన్న బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.





## పశుసంతతిని కాపాడితేనే రైతులకు మేలు

**విశ్వనాథపల్లిలో పశువైద్య శిబిరం**

**పశువులకు రోగాలు రాకుండా రైతులు జాగ్రత్త పడాలి**

**విశ్వనాథపల్లి సర్పంచ్ రాజు, పశువైద్యాధికారి ఇంది**

కారేపల్లి ఫిబ్రవరి13 ప్రభాతవార్త:

రోజురోజుకు అంతరించిపోతున్న పశు సంపదను కాపాడాల్సిన బాధ్యత రైతులపై ఉందని అలాగే ఉన్న పశువులకు రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విశ్వనాథపల్లి సర్పంచ్ ఇస్లావత్ రాజు, మండల పశువైద్యాధికారి ఇందిర అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి ఇందిర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజుతో కలిసి ఆమె మాట్లాడుతూ నానాటికి అంతరించిపోతున్న పశుసంపదను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పశువులకు సీజనల్గా ఎలాంటి రోగాలు రాకుండా ముందస్తు టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించారు. అలాగే సూడి పరీక్షలు నిర్వహించి నట్టల మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేష్, గోపాలమిత్రలు రేగళ్ల మంగయ్య, సురభి శ్రీకాంత్, ఈ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.





**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## చాణిక్య సర్వే నిజమైంది

- మున్సిపల్ ఎన్నికల్లో చాణిక్య పొలిటికల్ సర్వే రిపోర్ట్
- 95శాతం సక్సెస్ రేట్‌తో చాణిక్య సర్వే ఫలితాలు
- విలేకరుల సమావేశంలో చాణిక్య స్టాటజీస్ పొలిటికల్ సర్వే ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ హర్షం

ఖమ్మం, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త:





రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీల గెలుపు, ఓటములపై తాము చేపట్టిన క్షేత్రస్థాయి సర్వేలో 95శాతం వాస్తవాలు వెల్లడి అయ్యాయని, చాణిక్య సర్వే చెప్పిందే నిజమైందని చాణిక్య స్టాటజీస్ పొలిటికల్ సర్వే ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చాణిక్య ముఖేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో 121 మున్సిపాలిటీ ఎన్నికలలో, 40 మున్సిపాలిటీలకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటుచేసి సర్వే అండ్ స్టాటజీస్ తో అక్కడి అభ్యర్థుల గెలుపుకు అవసరమైన అన్ని వ్యూహాలు రచించడంలో తమ సంస్థ విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో తాము చేపట్టిన సమగ్ర సర్వేలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ట్రేడ్ మార్క్ స్పష్టంగా కనిపిస్తుందని, ఏదులాపురం, కల్లూరు మున్సిపాలిటీలలో పొంగులేటి సోదరుల విస్తృత ప్రచారం ప్రజల్లో ప్రభావితం చేసిందని, ఓటు బ్యాంకు కాంగ్రెస్ కు అనుకూలంగా మారబోతుందని తాము వెల్లడించిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. చైర్మన్ ల పదవులు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, కొన్ని వార్డులలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ఓటు బ్యాంకు గణనీయంగా పెరుగుతుందని, తాము చెప్పిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. ఏదులాపురం, వైరా, కల్లూరు, సత్తుపల్లి, మధిర, ఇల్లందు, కొత్తగూడెం ప్రాంతాలలో తమ ప్రతినిధులు క్షుణ్ణంగా, అన్ని అంశాలను క్రోడీకరించి క్షేత్రస్థాయిలో ఎవరు గెలుస్తున్నారు, వారికి ఉన్న విజయావకాశాలు ఏ మేరకు ఫలిస్తాయో, అన్ని అంశాలపై ముందుగానే తమ సంస్థ పసిగట్టి వాస్తవ రిపోర్టును ముందుగానే తెలియజేయడం జరిగిందని వెల్లడించారు. తాను ఈ జిల్లాకు చెందిన వానిగా సుపరిచితమేనని, గత 12 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తూ, ప్రముఖమైన సర్వే సంస్థలలో ఐదో స్థానంతో మంచి గుర్తింపు సాధించామన్నారు. అదే చాణిక్య సర్వే రిపోర్ట్ మరోసారి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో వెల్లడైందని హర్షం వ్యక్తం చేశారు. తమ చాణిక్య సర్వే ఏజెన్సీ కి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధి ఉమా శంకర్ పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి గారివేడుకలు

ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:



శుక్రవారం ఖమ్మం జిల్లా బార్ అసోనియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 287 వ జన్మదిన కార్యక్రమంనుకు ముఖ్య అతిధిగా జిల్లా ప్రదాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గద్దల్ దిలీప్, కొల్లి సత్యనారాయణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## నలగురికి సిఎం సహాయ నిధి చెక్కులు మంజూరి

**దమ్మపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో దమ్మపేటకు చెందిన నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు అయ్యాయి. వైద్య ఖర్చుల రీయింబర్స్ నిమిత్తం



రూ.1,54,500/ విలువ చేసే నాలుగు చెక్కులను సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి వారి చేత అర్జీ పెట్టుకునేట్లు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు మంజూరు కావడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకటరామారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గ్రామస్తులు చక్రయ్య, కుప్పాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లూర్దుమాత పండగ మహోత్సవం

**తల్లాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

లూర్దు మాత పుణ్యక్షేత్ర పాలక పునీతురాలైన లూర్దు మాత పండగ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య



అతిథులుగా ఖమ్మం నేత్రాణులు బిషప్ శ్రీశ్రీశ్రీ మహాగణత డాక్టర్ సగిలి ప్రకాష్ డిడి, ఆంధ్రా తెలంగాణ ఓసిడి ప్రొవిన్సిల్ వెరీ రెవరెండ్ ఫాదర్ అమృతరాజ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా దివ్యబలిపూజలో సుమారు దివ్యస ప్రసాదం అందజేసి, ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సగిలి ప్రకాష్, అమృతరాజులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ అజయ్ జోసెఫ్ ఓసిడి, సహాయ గురువులు ఫాదర్ మరియన్న, ఫాదర్ సైమన్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## డీసీఎం వ్యాన్ లో మంటలు తప్పిన పెను ప్రమాదం

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**

అశ్వరావుపేట నుంచి దమ్మపేట మీదుగా పాల్వంచ వెళుతున్న డీసీఎం వ్యాన్ లో దమ్మపేట ఫారెస్ట్ ఆఫీసు వద్దకు రాగానే ఆకస్మికంగా మంటలు



చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తమై డీసీఎం వ్యాన్ ను రోడ్డుపైనే ఆపివేశారు. ప్రధాన కూడలి కావడంతో వ్యాపారస్తులు, బాటసారులు వెంటనే స్పందించి వ్యాన్లో చెలరేగిన మంటలను బిందెలతో నీళ్ల పోసి అదుపు చేశారు. మంటలు అదుపులోకి రావడంతో పెను ప్రమాదం తప్పింది. దీనితో వ్యాపారస్తులు, స్థానిక ప్రజలు ఊపిరిపించుకున్నారు. వ్యాన్ లో మంటలు అదుపులోకి రావడంతో వ్యాను పాల్వంచ వైపు వెళ్ళిపోయింది.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఉత్సవాలు ప్రారంభం

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ముష్టిబండ, వడ్లగూడెం పోవు మార్గంలో వేంచేసి ఉన్న స్వయంభు భువన సుందరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రావు గంగాధర్ రావు మాట్లాడుతూ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉత్సవాల నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాశివరాత్రి పర్వదినానా తెల్లవారుజామున 2 గంటల నుంచి అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి 9 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం సోమవారం మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.



## సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు

**తల్లాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన కల్లూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర పోషించిన తల్లాడ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. దాదాపు ఆరేడు వార్డులలో తల్లాడ మండలానికి చెందిన నాయకులు ఇంఛార్జిలుగా పనిచేయగా శుక్రవారం ఫలితాలు రావడంతో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. దాదాపు గెలిచిన అభ్యర్థుల కంటే ప్రచారంలో పాల్గొన్న నాయకులే సంబరాల్లో మునిగిపోయారు. ఈ సందర్భంగా నాయకులకు అభినందనలు తెలుపుతూ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, పొంగులేటి ప్రసాద్‌రెడ్డితో ఫొటోలు దిగారు.






## గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు వేగంగా అందించడమే ఎస్.బీ.ఐ ప్రధాన ఉద్దేశం.

**ఏన్కూరులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్.బీ.ఐ) ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు..ఉపసర్పంచులకు..సన్మానం మహోత్సవం.**

**ఖమ్మం జిల్లా ఆర్.బీ.ఓ రీజనల్ మేనేజర్ రాజశేఖర్.**

**ఏన్కూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు వేగంగా అందించడమే స్టేట్ బ్యాం క్ ఆఫ్ ఇండియా (ఎస్.బీ.ఐ)ప్రధాన ఉద్దేశమని..ఖమ్మం జిల్లా ఆర్.బీ.ఓ. రీజనల్ మేనేజర్ రాజశేఖర్ అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని రైతు వేదిక భవ నము నందు ఏన్కూరు ఎస్.బీ.ఐ బ్యాంకు ఆధ్వర్యంలో మండలంలోని బద్రు తండా..భగవాన్ నాయక్ తండా..బురదరాఘవాపురం..గంగుల నాచారం.. గార్లఒడ్డు..హిమామ్ నగర్..జన్నారం ఎస్.టీ కాలనీ..కేసుపల్లి..కోదండ రాం పురం తండా..మేడేపల్లి..మూల పోచారం..నూకాలంపాడు..పెద్దిని కృష్ణయ్య బంజర..రాజలింగాల..రాయమాదారం..రేపల్లె వాడ..శ్రీరామగిరి..సూర్య తం డా..తిమ్మారావుపేట..తూతక్క లింగన్నపేట..ఎర్రబోడు తండా..గ్రామ పంచా యతీల నూతన సర్పంచ్ లకు..ఉపసర్పంచ్ లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మాన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్.బీ.ఓ రీజినల్ మేనేజర్ రాజశేఖర్..ఎస్.బీఐ సీఎం సేల్స్ రామ్ భా రణ్..ఏన్కూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి (ఎంపీడీవో) పల్లి భాగ్యశ్రీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏన్కూరు ఎస్.బీఐ బ్యాంకు మేనేజర్ బాదావతు జగన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన సన్మాన మహోత్సవం కార్యక్రమంలో ఖమ్మంజిల్లా ఆర్.బీ.ఓ రీజినల్ మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ..మండలంలోని నూతన సర్పంచ్ లకు..ఉ ప సర్పంచ్ లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఎస్.బీ.ఐ బ్యాంకులో ఖా తా ప్రారంభం..నగదు లావాదేవీలు..ఆధార్..బ్యాంకు లింకింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన వివరించారు.మండలంలోని ప్రజలు స్టేట్ బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని ఆయన సూచించారు.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయతీ సర్పంచ్ చేతుల్లోనే ఉంటుందని..అదే విధంగా గ్రామంలోని ప్రతి పౌరు డు ఎస్.బీఐ బ్యాంకులో ఖాతా తెరవాలని ఆయన అన్నారు.జీరో అకౌంట్ కూడా ఎస్.బీఐలో ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.అంతే కా కుండా ప్రమాద బీమాపై పూర్తిస్థాయిలో ఆయన అవగాహన కల్పించారు. ప్ర జలు బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంచుకొని..డిజిటల్ లావాదేవీల వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు.బ్యాంకు సేవలు తెలియక చా లా మంది ఖాతాదారులు వాటిని వినియోగించుకోలేక పోతున్నారని ఆయన అన్నారు.పూర్తిస్థాయి సమాచారం కోసం స్టేట్ బ్యాంకుకు వెళ్లి వివరాలు తెలు సుకోవచ్చని ఆయన సూచించారు.అనంతరం ఎస్.బీఐ బ్యాంక్ మేనేజర్ బా దావతు జగన్ మాట్లాడుతూ...మండలంలోని అన్ని గ్రామపంచాయతీల నూ తన సర్పంచ్ లకు..ఉపసర్పంచ్ లకు ఏన్కూరు బ్యాంకు ద్వారా సన్మాన మ హోత్సవం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.మండలం లోని ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి ఒక్క పౌరుడికి ఎస్.బీ.ఐ బ్యాంకులో ఖా తా ఉండాలని ఆయన అన్నారు.ఎస్.బీ.ఐ బ్యాంకులో ఖాతా వల్ల కలిగే లా భాల గురించి ఆయన వివరించారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజ న..ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన తదితర వంటి పథకాల గురించి ఆ యన వివరించారు.ఖాతాదారులు తమ ఆధార్ కార్డు ఏ ఖాతాకి లింక్ అయి ఉన్నదో నిర్ధారణ చేసుకోవాలని ఆయన అన్నారు.తమ ఖాతానెంబర్ కి..ఫో న్ నెంబర్..జీ మెయిల్ ఐడి తప్పనిసరిగా జత చేయాలని..దానిద్వారా బ్యాం కుకు రాకుండానే మొబైల్ బ్యాంకింగ్ ద్వారా మినీ స్టేట్ మెంట్ తీసుకోవచ్చు అని ఆయన అన్నారు.ఇతరులకు ఓటిపి..ఏటీఎం పిన్..సీవివి వంటి నెంబ ర్లు ఇతరులకు చెప్పకూడదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సి బ్బంది,ఎస్.బీ.ఐ వినియో గదారుల సేవా కేంద్రం సభ్యులు..నవ్య,నవీన్,రవి, నాగరాజు,ధీరావత్ సందీప్ కుమార్ నాయక్ తో పాటు తదితరులు పాల్గొ న్నారు.



# వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయభేరీ మోగించింది

*వైరా టౌన్ ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పీఠం హస్తగతమైంది. మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో కాంగ్రెస్ ప్యానెల్ 13 వార్డుల్లో విజయం సాధించగా, బీఆర్ఎస్ ప్యానల్ 7 వార్డుల్లో గెలుపొందింది. మున్సిపాలిటీలోని 1, 3, 4, 6, 7, 9, 13, 14, 16, 17, 18, 20 వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధించింది.19వ వార్డులో కాంగ్రెస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. బీఆర్ఎస్ పార్టీ 2, 5, 8, 11, 13 వార్డులలో విజయం సాధించింది.10వ వార్డును బీఆర్ఎస్ బలపరిచిన సిపిఎం, 15వ వార్డును సీపీఐ కైవసం చేసుకున్నాయి. 14వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ధీరావత్ వెంకటేశ్వర్లుకు అత్యధికంగా 430 ఓట్ల మెజార్టీ రాగా, 15వ వార్డులో సిపిఐ అభ్యర్థిని నల్లమోతు శైలజకు అత్యల్పంగా 18 ఓట్ల మెజారిటీ వచ్చింది.13 కాంగ్రెస్.7 బీఆర్ఎస్వైరా మున్సిపాలిటీలోని 1వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి మద్దెల రవిపై కాంగ్రెస్ అభ్యర్థి మోరు శ్రీకాంత్ 121 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శ్రీకాంత్ కు 618, మద్దెల రవికి 497 ఓట్లు లభించాయి. 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని బత్తుల గీతపై బీఆర్ఎస్ అభ్యర్థిని తిరుపతి శివకుమారి 402 ఓట్ల మెజారిటీతో గెలుపొందింది. శివకుమారికి 717, బత్తుల గీతకు 315 ఓట్లు లభించాయి. 3వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కారుకొండ బోసుపై కాంగ్రెస్ అభ్యర్థిని బొర్రా ఉమాదేవి 154 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బొర్రా ఉమాదేవికి 531, కారుకొండ బోసుకు 377 ఓట్లు లభించాయి. 4వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని నిమ్మతోట జయమ్మ పై కాంగ్రెస్ అభ్యర్థిని నిమ్మతోట శ్రావణి 223 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. శ్రావణికి 504 , నిమ్మతోట జయమ్మకు 281 ఓట్లు లభించాయి. 5వ వార్డులో సిపిఐ అభ్యర్థి మిట్టపల్లి రాఘవరావుపై బీఆర్ఎస్ అభ్యర్థిని కట్టా స్వరూప రాణి 178 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. స్వరూపరాణికి 506 , రాఘవరావుకు 328 ఓట్లు లభించాయి. 6వ వార్డులో సిపిఎం అభ్యర్థిని మాదినేని రజనిపై కాంగ్రెస్ అభ్యర్థిని కాపా చంద్రకళ 286 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. చంద్రకళకు 528, రజనికి 242 ఓట్లు లభించాయి. 7వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి పణితి శాంతయ్యపై కాంగ్రెస్ అభ్యర్థి పణితి సైదులు 176 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.13వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని మాదినేని నాగరాణిపై కాంగ్రెస్ అభ్యర్థిని..సైదులకు 529 , శాంతయ్యకు 353 ఓట్లు లభించాయి. 8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కన్నెగంటి నాగేశ్వరరావుపై బీఆర్ఎస్ అభ్యర్థి చిలక చిన్న కోటయ్య 294 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. చిన్నకోటయ్యకు 675, నాగేశ్వరరావుకు 381 ఓట్లు లభించాయి. 9వ వార్డులో సిపిఎం అభ్యర్థిని గుడిమెట్ల రజితపై కాంగ్రెస్ అభ్యర్థి కట్ల సంతోష్ 185 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. సంతోష్ కు 656, రజితకు 471 ఓట్లు లభించాయి. 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని బొడ్డు త్రివేణి పై సిపిఎం అభ్యర్థి కిన్నెర కృష్ణ 292 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కృష్ణకు 722, త్రివేణి కి 430 ఓట్లు లభించాయి. 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కొల్లి రమేష్ పై బీఆర్ఎస్ అభ్యర్థి దొంతెబోయిన వెంకటేశ్వర్లు 379 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వెంకటేశ్వర్లకు 796, రమేష్ కు 417 ఓట్లు లభించాయి. 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని మిట్టపల్లి కృష్ణవేణిపై బీఆర్ఎస్ అభ్యర్థిని మాదినేని సునీత 30 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. సునీతకు 393, కృష్ణవేణికి 363 ఓట్లు లభించాయి. 13వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని మాదినేని నాగరాణిపై కాంగ్రెస్ అభ్యర్థిని ముళ్ళపాటి విజయలక్ష్మి 230 ఓట్ల మెజారిటీతో గెలుపొందింది. విజయలక్ష్మికి 490, నాగరాణికి 260 ఓట్లు లభించాయి.14 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి వాంకుడోత్ వీరన్న పై కాంగ్రెస్ అభ్యర్థి దీరావత్ వెంకటేశ్వర్లు 430 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. వెంకటేశ్వర్లకు 793, వీరన్న కు 363 ఓట్లు లభించాయి. 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని రాంపుడి రాజ్యలక్ష్మిపై సిపిఐ అభ్యర్థిని నల్లమోతు శైలజ 18 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శైలజకు 611, రాజ్యలక్ష్మి కి 593 ఓట్లు లభించాయి. 16వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి రాచబంటి బాలకృష్ణపై కాంగ్రెస్ అభ్యర్థి రాచబంటి బలరామయ్య 87 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బలరామయ్యకు 572 బాలకృష్ణ కు 485 ఓట్లు లభించాయి. 17వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని రాచర్ల పద్మపై కాంగ్రెస్ అభ్యర్థిని బత్తుల సుమతి 241 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సుమతికి 605, పద్మకు 364 ఓట్లు లభించాయి. 18 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని రాచబంటి శ్రీదేవి పై కాంగ్రెస్ అభ్యర్థిని గోరింట్ల శ్రీదేవి 279 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గోరింట్ల శ్రీదేవి కి 745, రాచబంటి శ్రీదేవికి 466 ఓట్లు లభించాయి. 19వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని దామ ఉమాపై కాంగ్రెస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థిని చింతనిప్పు సులోచన 124 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సులోచనకు 575, ఉమకు 451 ఓట్లు లభించాయి. 20వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని ఆదూరి రాధపై కాంగ్రెస్ అభ్యర్థిని ఉండ్రు వరలక్ష్మి 428 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. వరలక్ష్మికి



670, రాధకు 242 ఓట్లు లభించాయి.

**15వ వార్డు ఫలితంలో ఉత్కంఠ...**

15వ వార్డు ఫలితం పై సుమారు రెండు గంటల పాటు ఉత్కంఠ నెలకొంది. ఈ వార్డులో మొత్తం 1218 ఓట్లు పోలయ్యాయి. అయితే మొదట ఓట్ల లెక్కింపు సమయంలో కాంగ్రెస్ అభ్యర్థిని రాంపూడి రాజ్యలక్ష్మి పై సిపిఐ అభ్యర్థిని నల్లమోతు శైలజ 16 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే మొత్తం 1218 ఓట్లకు గాను అభ్యర్థుల వారీగా విడగొట్టిన ఓట్ల సంఖ్య 1215 మాత్రమే తేలాయి. దీంతో మరో మూడు ఓట్ల మిస్సింగ్ పై రీకౌంటింగ్ నిర్వహించారు. అయితే ఆ మూడు ఓట్లు కూడా సిపిఐ అభ్యర్థిని శైలజ కు లభించాయి. చివరకు 19 ఓట్ల మెజార్టీ శైలజ కు వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థినికి పోస్టల్ బ్యాలెట్ ఒకటి రావడంతో సిపిఐ అభ్యర్థిని శైలజ 18 ఓట్లతో గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. వైరా ఏసీపీ ఎస్.సారంగపాణి ఆధ్వర్యంలో కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బిఆర్ఎస్ సీపీఎం సిపిఐ కూటమికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు

*వైరా టౌన్ ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్), సీపీఎం, సిపిఐ కూటమికి ఓటు వేసి అండగా నిలిచిన ప్రతి ఒక్క ఓటర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కూటమి నాయకులు తెలిపారు.ఎన్నికల ఫలితాల అనంతరం శుక్రవారం వైరాలో కట్టా నాగేశ్వరరావు గృహంలో నిర్వహించిన సమావేశంలోబిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు,సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం,సిపిఐ వైరా డివిజన్ కార్యదర్శి ఎర్రబాబు,వైరా మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, మాట్లాడుతూ. వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో డబ్బు పంపిణీ వంటి అనైతిక పద్ధతులను అనుసరించడం వల్లే కొన్ని స్థానాల్లో విజయం సాధించిందని ఆరోపించారు. కేవలం స్వల్ప ఓటింగ్ తేడాతో పలు స్థానాల్లో కూటమి ఓటమిపాలైనప్పటికీ, ప్రజల మద్దతు పరంగా నైతిక విజయం పూర్తిగా బిఆర్ఎస్ వామపక్ష కూటమిదేనని స్పష్టం చేశారు.మొత్తం 20 స్థానాలున్న వైరా మున్సిపాలిటీలో బిఆర్ఎస్, వామపక్ష కూటమి 7 స్థానాలు గెలవడం హర్షణీయమని తెలిపారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో కూటమికి ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న రోజుల్లో బిఆర్ఎస్, సీపీఎం, సిపిఐ పార్టీలు కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత బలంగా పోరాడుతాయని, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామని తెలిపారు. ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలోఎనమిదో వార్డు కౌన్సిలర్ చిలక చిన్న కొట్టయ్య ,కామినేని శ్రీనివాసరావు, లాల్ అహ్మద్, ఏలూరు శ్రీను, అమరనేని కృష్ణ, వజనేపల్లి చక్రవర్తి పాల్గొన్నారు.






## రైతుల సొమ్ము జాడేది....?

**ఇంకా ఎన్నాళ్ళు ఎదురుచూపులు...**

**అయోమయంలో రైతన్నలు...**

**వీడని ఐకేపీ అధికారుల నిరక్ష్యపు వైఖరి....**

**పట్టించుకోని ఉన్నత అధికారులు...**

*కొణిజర్ల ఫిబ్రవరి 13 ప్రభాత వార్త:*

మండలంలో రైతులు పండించిన దాన్యానికి సంబందించిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఐకేపీ అధికారులు పాల్పడ్డ అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులే ఉదాసీన దొరనితో నిరక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుండడంపై రైతులు ఆవేదన చెందుతూ, రైతుల సొమ్ము జాడెక్కడ,ఇంకా ఎన్నాళ్ళు ఐకేపీ అధికారులు ఇలా రైతుల సొమ్ము దోచుకుంటూ చేస్తున్న అక్రమాలకు బలి కావాల్సిందేనా, నిజాల్ని నిగ్గు తేల్చేదెప్పుడని రైతులు ప్రశ్నిస్తూ.. ధాన్యం కొనుగోళ్ల వ్యవహారంలో సంబందించిన ఐకేపీ అధికారులు రైతులకు ఇవ్వవలసిన ట్రక్కు షీట్స్ ను



ఐకేపీ విఓఏ, ఇతర అధికారులు తమ వద్దే ఉంచుకొని,అడిగినా ఇవ్వకుండా నిరుడు, ఈఏడు కూడా మొండిచేయి చూపినారని, అదేంటని అడిగితే మాకు ప్రభుత్వ సాయం ఏమీ వచ్చేదిలేదని, ధాన్యం కొనిగోలు కేంద్రాన్ని డోజర్లతో తయారు చేసి రైతుల కోసమే సిద్ధం చేశామని, అందువల్లనే మీకు ట్రక్కు షీట్స్ ఇవ్వడం కుదరదని చెప్పినరాని రైతులు వాపోతున్నారు. వాస్తవానికి ధాన్యం కొనిగోలు కేంద్రాన్ని సిద్ధం చేయడానికి ప్రభుత్వం నుండే నిధులు వస్తాయి, ఐకేపీ డ్వాక్రా అధికారులకు సిబ్బంది విధులకు గాను ప్రత్యేకంగా నిర్ణయించిన మేర బోనస్ డబ్బులు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది. కానీ రైతులకు ఇలాంటి వాస్తవాలపై సరైన అవగాహన లేకపోవడాన్ని,అదునుగా భావించిన కొందరు అక్రమార్కులు అవినీతి అని తెలిసి కూడా వరంగా మార్చుకొని అందినకాడికి దోచుకోవడం సమాజంలో నిత్యం పరిపాటుగా మారింది. ఏది ఏమైనా మండలంలో వెలుగు సూచిన ఐకేపీలో అక్రమాల నిగ్గుతేల్చి బాద్యులపై చెర్యలు తీసుకొని, ధాన్యం కొనుగోలుకు సంబందించిన రైతుల ట్రక్ షీట్స్ డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

## కామేపల్లి లో వైభవంగా ప్రారంభమైన రామనామ సప్తాహం

*కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లి లోని గురు మందిరంలో శుక్రవారం హరే రామ నామ సంకీర్తన సప్తహం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభ మైంది.సంకీర్తన ఆచార్యులు అవ ధూతేంద్ర సరస్వతి స్వామి మందిర 31 వ,వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్నప్తాహం ను భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ ప్రారంభించారు.ఈ సం దర్భంగా సరస్వతి స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో అవధాని భార్గవ శర్మ,సాయి రా మకృష్ణ,బుజ్జయ్య,భక్తమండలి ప్రముఖు లు కేశగాని వెంకటేశ్వర్లు,పోరండ్ల నెహ్రూ,నాగు బండి హనుమంతరావు,సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్,దమ్మాలపాటి శివాజీ, మహంకాళి రామనరసయ్య, కోటగిరి రాము, బైరోజు శ్రీనివాసచారి, పెరుగు సైదులు,కేశగాని నాగయ్య, డాక్టర్ పూజల శివకృష్ణ,మనోజ్,నాగేష్,గుగ్గిళ్ళ రవి తదిత రులు పాల్గొన్నారు.






# కల్లూరు మున్సిపాలిటీ పీఠం కాంగ్రెస్ దే

## - కల్లూరు మునిసిపాలిటీలో మొత్తం 20 వార్డులు

### గెలిచిన కౌన్సిలర్లు








**కల్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థులుగా 12 మంది గెలుపొందారు. టిఆర్ఎస్ పార్టీ నుండి 7 ఏడు మంది సంవత్సరాలు గెలుపొందారు. 16వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా ఉబ్బన రాంబాబు గెలుపొందారు. 1 వ వార్డు జిల్లెల స్వాతి కాంగ్రెస్ 92 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2 వ వార్డు బీరెల్లి మాధవరావు 137 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. 3 వ వార్డు దాసరి సుధారాణి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 7 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 4 వ వార్డు భూక్య రాంబాయి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 115 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 5 వ వార్డు శీలం కోటేశ్వరి 232 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. 6 వ వార్డు బానోత్ మారోని 246 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. 7 వ వార్డు ధరావత్ మోహన్ నాయక్ 4 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. 8వ వార్డు లక్కినేని రఘు బీ ఆర్ ఎస్ అభ్యర్థి 96 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 9 వ వార్డు కళ్యాణపు నవ్య బీ ఆర్ ఎస్ అభ్యర్థి 41 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 10వ వార్డు పెద్దబోయిన లక్ష్మ్మ నరసింహారావు కాంగ్రెస్ అభ్యర్థి 42 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 11వ వార్డు కృష్ణంశెట్టి లక్ష్మ్మ కాంగ్రెస్ అభ్యర్థి విజయం 51 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 12 వ వార్డు మహమ్మద్ ఇస్మాయిల్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి 99 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 13 వ వార్డు దారాల చిన్న లక్ష్మ్మ బీ ఆర్ ఎస్ అభ్యర్థి 52 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 14 వ వార్డు సయ్యద్ రేష్మ బీ ఆర్ ఎస్ అభ్యర్థి 181 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 15 వ వార్డు యాస నాగమణి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 76 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 16 వ వార్డు ఉబ్బన రాంబాబు ఇండిపెండెంట్ అభ్యర్థి 66 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 17 వ వార్డు కనపర్తి శ్యామల బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి 24 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 18వ వార్డు పెడకండి కృష్ణయ్య బీ ఆర్ ఎస్ పార్టీ 66 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 19వ వార్డు కంభంపాటి రాధా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 119 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 20వ వార్డు గుండ్ల పుల్లారావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 32 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

# యస్ యస్ సి స్టేట్ టాపర్ కు రూ. 5 లక్షల బహుమతి.....

**పెనుబల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**

పభుత్వ పాఠశాలలో చదువుతూ స్టేట్ టాపర్ మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ రూ. 5 లక్షల బహుమతి అందించనున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహం ఇచ్చేందుకు ఈ ఏడాది బంపర్ బహుమతులు అందించనున్నట్లు వారు తెలిపారు. శుక్రవారం పెనుబల్లి మండలం విఎం బంజరు ప్రభుత్వ పాఠశాలలో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ప్రతినిధి ఇమ్మడి రామకృష్ణ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు ప్రతినిధులు సమావేశం అయ్యి తాము అందిస్తున్న ప్రోత్సహకాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్టేట్ టాపర్ గా నిలిచిన వారికి 5 లక్షల రూపాయలు బహుమతి, స్టేట్ రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థులకు 3 లక్షల రూపాయలు బహుమతి, జిల్లా స్థాయిలో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు 2 లక్షల రూపాయలు బహుమతి గా అందచేస్తున్నట్లు తెలిపారు. అలాగే తెలంగాణ లో ఉన్న 119 నియోజకవర్గాలలో ప్రతి నియోజక వర్గ టాపర్ కు లక్ష రూపాయలు మండల స్థాయిలో టాపర్ కు 10 వేల రూపాయలు నగదు బహుమతి అందచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహం ఇచ్చేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ పేద



విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీరామ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏరియా మేనేజర్ సాయి కృష్ణ, బ్రాంచ్ మేనేజర్ బండి సతీష్, అసిస్టెంట్ మేనేజర్ తుమ్మల శంకర్, హెచ్ ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన పిసీసీఎఫ్ సువర్ణ...

**సత్తుపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :**





సత్తుపల్లి ఫారెస్ట్ రేంజ్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ పిసిసిఎఫ్ డాక్టర్ సువర్ణశుక్రవారంప్రారంభించారు. సత్తుపల్లి టింబర్ డిపోలో నూతనంగా నిర్మించిన విఐపి గదిని, చంద్రయపాలెం బీట్ పరిధిలో ఏర్పాటు చేసిన వాచ్ టవర్ ను, చంద్రయపాలెంలో విఎస్ఎస్ సభ్యులు కోసం ఏర్పాటుచేసిన కంటైనర్ ఆసుపత్రిని, పిసిసిఎఫ్ సువర్ణ ప్రారంభించారు. అనంతరం ఆమె చంద్రయపాలెంలోని విఎస్ఎస్ సభ్యుల ఆర్థిక పరిపుష్టి కోసం అదనపు ఆదాయం కోసం ఇస్తరాకులు మిషన్లో, కాటన్ విక్స్, తయారు యూనిట్లు తేనెటీగలు పెట్టులు పనితీరుపై సభ్యులతో చర్చించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వారు చేస్తున్న పనులు వేలకట్టలేని అని ఆమె అన్నారు. వి ఎస్ ఎస్ సభ్యుల ఉపాధి పథకాలు, వారి పిల్లల విద్యా అవకాశాలు పిల్లలకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు నోట్ పుస్తకాలు పెన్సిల్లు పంపిణీ చేసి అడవుల యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు డాక్టర్ సువర్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి సర్కిల్ సిసిఎఫ్ డాక్టర్ భీమా నాయక్, ఖమ్మం డీఎఫ్ ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఎఫ్ డి ఓ మంజుల రేంజ్ అధికారి స్నేహలత, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం మండాలపాడు - ఏరుగట్ల రోడ్డుకు మరమ్మతులు

## - సర్పంచ్ గాయం రమేష్

**పెనుబల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**



రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నీలాద్రీ శ్వరి ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మండాలపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ గాయం రమేష్ ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పనులు చేపట్టారు. బుధవారం ఆయన స్వయంగా పనులను పర్యవేక్షి స్తూ, మండాలపాడు నుండి ఏ రుగట్ల వరకు ఉన్న ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి, రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను నరికించి రహదారిని సుందరీకరించారు. అదేవిధంగా, గుంతలమయంగా మారిన రోడ్డుకు అత్యవసర మరమ్మతులు చేపట్టి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నీలాద్రేశ్వరి ఆలయ పుణ్యక్షేత్రానికి శివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. భక్తుల ప్రయాణం సురక్షి తంగా, సౌకర్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ పనులను ముందస్తుగా పూర్తి చేశాం. గ్రామ ప పరిధిలో భక్తులకు అన్ని రకాల వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నాం అని తెలిపారు. సర్పంచ్ చొరవతో రోడ్డు పనులు పూర్తి కావడం పట్ల స్థానిక గ్రామస్తులు, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# రెండు మున్సిపాలిటీ లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...

## - ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే...

**సత్తుపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**



సత్తుపల్లి నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ కుమారులు ప్రత్యేక క ృ త జ్ఞ త ల ు తెలియజేశారు. సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు శుక్రవారం అత్యధిక మెజార్టీతో కౌన్సిలర్లను గెలిపించినందుకు గాను ఎమ్మెల్యే దంపతులు స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఆకర్షితులై మెజార్టీ వార్డులు గెలిపించారని ఈ సందర్భంగా వారన్నారు. తమపై నమ్మకంతో రెండు మున్సిపాలిటీల్లోని మెజార్టీ స్థానాలు గెలిపించినందుకు అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులైన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల సహాయ సహకారాలతో అన్ని రంగాల్లో మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే దంపతులు హామీ ఇచ్చారు. సత్తుపల్లి 17, కల్లూరు 12 స్థానాలు ఇంత మెజార్టీతో పై రెండు మున్సిపాలిటీల్లో గెలిపించినందుకు పేరుపేరునా ఓటర్లకు ఎమ్మెల్యే దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులు ఏకాగ్రతతో లక్ష్యం సాధించాలి

### విద్యాశాఖ ఏయంవో ప్రభాకర్ రెడ్డి వెల్లడి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*

విద్యార్థులు ఏకాగ్రతతో తమ లక్ష్యాన్ని సాధించాలని విద్యాశాఖ ఏఎంవో ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారంనేలకొండపల్లి లోని పీఎంఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ సహాకారంతో పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్, కెరీర్ గైడెన్స్ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథి విద్యాశాఖ ఏఎంవో



ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల కోసం పీఎంఆర్ ట్రస్టు చేస్తున్న విద్యా సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయం అన్నారు. విద్యార్థులు వాటిని వినియోగించుకుని ఉన్నత స్థానాలను సాధించాలని చెప్పారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు. పోటీ ప్రపంచంలో ముందుంజ లో నిలిపేందుకు ప్రేరణాత్మక సందేశం అన్నారు. విద్యారంగం అభివృద్ధికి పిఎంఆర్ ట్రస్టు చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని అన్నారు. ఈ సమావేశంలో పిఎంఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు పెందుర్తి రవి మాట్లాడుతూ ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులు ఉన్నత చదువులు కొనసాగించేందుకు పిఎమ్ఆర్ ట్రస్ట్ పూర్తి స్థాయి లో సహకరిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, ట్రస్టు నిర్వహాకులు ప్రగతి, ప్రసాద్, భార్గవి పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి

### హైద్రాబాద్ ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ తేజావత్ రామదాసు వెల్లడి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*

గ్రామాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని హైద్రాబాద్ ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ తేజావత్ రామదాసు వెల్లడించారు.శుక్రవారం మంగాపురంతండా గ్రామం నందు గ్రామ పంచాయతీ సర్పంచ్ ధీరావత్ అశోక రాణి, ఇతర పాలకవర్గ సభ్యులను ఆయన శాలువా కప్పి ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా తేజావత్ రామదాసు మాట్లాడుతూ మంగాపురంతండా వాసిగా అభివృద్ధిలో తన వంతు భాగస్వామ్యం అవుతానని చెప్పారు. పుట్టిన గ్రామంను అభివృద్ధి చేసుకోవటం కోసం ఎక్కడెక్కడో ఉన్న వారంతా ఒకే తాటి పైకి రావాలని ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన అవకాశంను వినియోగించి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సోసైటీ ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, పిఎసిఎస్ సోసైటీ మాజీ అధ్యక్షుడు బాలాజీ, మాజీ ఎంపీటీసీ తేజావత్ అరుణ, గ్రామ పెద్దలు కోటేశ్వరరావు, రమణ, మోహన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ఫోరం లో జిల్లా ప్రధమ స్థానం సాధించిన విద్యార్థి మహేష్

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*

తెలుగు ఫోరం జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో నిర్వహించిన ప్రతిభాపాటవ పరీక్షలో నేలకొండపల్లి విద్యార్థి జిల్లా ప్రధమ స్థానం సాధించారు. శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి తెలుగు టాలెంట టెస్ట్ లో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన పదో తరగతి విద్యార్థి మహేష్ ప్రతిభ కనపరిచారు. మొదటి బహుమతి తో పాటు, రూ.5 వేల నగదు ను అందుకున్నారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపగాని రమేష్, తెలుగు టీచర్ ఆర్. మునీశ్రీ తదితరులు విద్యార్థి మహేష్ ను ప్రత్యేకంగా అభినందించి,ఘనంగా సన్మానించారు.



## చెరువుమాదారం పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ కి దక్కిన అరుదైన గౌరవం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*

చెరువుమాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులను నిర్వహిస్తున్న ఆ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రవణ్ కుమార్ కు



అరుదైన గౌరవం లభించింది. తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి లో సభ్యునిగా డాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్ ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు నియామక పత్రాన్ని తెలంగాణ వైద్యమండలి చైర్మన్ డాక్టర్ మహేష్ కుమార్, రిజిస్టర్ లాలై కుమార్ శుక్రవారం డాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్ కు పంపారు. ఈ సందర్భంగా డాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్ ను చెరువు మాదారం పీహెచ్ సి వైద్యులు, వైద్య సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రచ్చ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తనకు దక్కిన ఈ గౌరవం జిల్లా వైద్య రంగానికి దక్కినదిగా ఆయన చెప్పారు. జిల్లా వైద్యరంగ సిబ్బంది అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సన, హెల్త్ సూపర్వైజర్లు చంద్రశేఖర్, బి.వీరన్న, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ మార్తమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్, ఫార్మసిస్ట్ జోష్ణ, నర్సింగ్ అధికారులు మానస, జ్యోతి, మాధవి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాలువకట్ట ఆక్రమణలపై అధికారుల ఆగ్రహం..

### పోచారం గ్రామంలోని ఎర్రకుంట పరిధిలోని సర్వేనంబర్ 163,164, 165లలో ఆక్రమణలు గుర్తించిన అధికారులు

### కాలువ కట్టలు ఆక్రమిస్తే కఠిన చర్యలు..నీటిపారుదలశాఖ అధికారుల హెచ్చరిక

*కూసుమంచి, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :*

కాలువ కట్టలను ఆక్రమించి పంటలు సాగుచేసి, పక్కరైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ అధికారులు హెచ్చరించారు. కూసుమంచి మండలపరిధిలోని పోచారం గ్రామ పరిధి ఎర్రకుంట ఏరియా సర్వే నంబర్ 163,164,165లలోని సాగుభూములగుండా వెళ్లిన భక్తరామదాసు/ఎస్ఆర్ఎస్పీ కాలువకట్టను ఓ రైతు ఆక్రమించి వరిపొలం సాగుచేయడంతో ముందుకు వెళ్లాల్సిన రైతులు అభ్యంతరం వ్యక్తం చేయగా, వినకుండా వరినాటు పెట్టడంతో మిగతా రైతులు నీటిపారుదల శాఖ అధికారులను సంప్రదించారు. వెంటనే స్పందించిన డీఈ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచి కాలువకు ఉండాల్సిన పరిధిని నిర్ణయించి హద్దులు నిర్ధారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులనుంచి భూసేకరణ చేసుకుని వారికి ముట్టాల్సిన నష్టపరిహారం చెల్లించి కాలువలు తవ్వందని, వాటిని ఎవరూ ఆక్రమించడానికి వీలులేదని అన్నారు. అలా ఆక్రమించి పక్కరైతులకు ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించిన అనంతరం ఆ ప్రాంతం ప్రభుత్వానికి చెందుతుందని, అట్టి భూమిపై ఎవరికీ హక్కు ఉండదని తెలియజేశారు. ఇంకోసారి ఇలా ఏరైతుఅయినా కాలువ కట్టలను ఆక్రమించి సాగుచేయడంకానీ, పక్కరైతులను ఇబ్బందులకు గురిచేస్తే తామే ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐబీ అధికారులు, లష్కర్ వెంకన్న, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.






## యూరియా కేంద్రాలను సందర్శించిన ఏడీఏ..

*కూసుమంచి, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :*

రైతులకు యూరియా సరిపడినంత ఉందని కూసుమంచి ఏడీఏ సతీష్ అన్నారు. శుక్రవారం మండలంలోని జీళ్లచెరువు, చేగొమ్మ గ్రామాలలోని సొసైటీ కేంద్రాలలో యూరియా నిల్వలను ఏవో రామడుగు వాణితో కలిసి



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరిపడేంత యూరియా అందుబాటులో ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. సొసైటీ కేంద్రాలు, ప్రైవేటు దుకాణాల ద్వారా యూరియా సరఫరా నిరంతరం అందుబాటులో ఉంటుందని, మండలంలో శుక్రవారం ఒక్కరోజే 4813 బస్తాల యూరియా యాప్ ద్వారా అందించామని తెలియజేశారు. కావున యూరియా కావలసిన రైతులందరూ ఫర్టిలైజర్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా ఏ సెంటర్లో అందుబాటులో ఉండేది ముందస్తుగా రైతులందరికీ తెలియజేస్తున్నామని తెలిపారు. బుకింగ్ చేసుకోవడం రాని రైతులకు వ్యవసాయ శాఖ ఏఈవోలు, ఎరువుల దుకాణాల్లోని సిబ్బంది, వాలంటీర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం జీళ్ల చెరువులోని రైతులతో మాట్లాడుతూ రైతులందరూ ఏఈవో వద్ద పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తికాని రైతులు వెంటనే వ్యవసాయ విస్తరణ అధికారిని గాని, మీసేవ కేంద్రాలను గాని సంప్రదించి పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు రవీందర్, రవికుమార్, సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం రాత్రి నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, జై శీనన్న, జై జై శీనన్న అంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చుతూ ఆనందోత్సవాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, జెర్రీపోతుల అంజని, మామిడి వెంకన్న, పుసుపులేటి ఉపేందర్, రాయపూడి రోహిత్, గుండా బ్రహ్మం, వాకా శ్రీనాథ్, కూరకుల నాగేశ్వరరావు, సామాల కోటేశ్వరరావు, కడియాల నరేష్, జెర్రీపోతుల సత్యనారాయణ, కందిమల్ల హరిబాబు, కొమ్మూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాక్షస క్రీడలో మునిపుంగవుడే రారాజు

**పేట మున్సిపల్ ఎన్నికల్లో జననేత జయకేతనం**

**జూపల్లికి రాజయోగం**

**మున్సిపాలిటీ తొలి పీఠంపై కింగ్ మేకర్**

**చైర్‌పర్సన్‌గా మిసెస్ రమేష్**

**హస్తం ఇరగదీసింది**

**22 సెగ్మెంట్స్‌లో 17 కైవసం**


**16 న పదవీ ప్రమాణ స్వీకారం**

**ఈ విజయం ప్రజలకు అంకితమన్న ఎంఎల్ఎ జారె**

**నమ్మకాన్ని వమ్ముచేయబోమన్న చైర్మెన్ అబ్యర్థిని శశికళ**

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

ఇప్పుడా అప్పుడా., కనిష్టంగా నాల్గు దశాబ్దాల కాలంగా రాజకీయాల్లో వేరొకరి విజయాలకోసం మాత్రమే., చమటోడ్చి వారిని అందలమెక్కిస్తూ., "కింగ్‌మేకర్" గా సార్ధక నామధేయం మూటగట్టుకున్న జూపల్లి రమేష్ ఇన్నాళ్ళకు ప్రత్యక్ష ఎన్నికల్లో విజయ కేతనం ఎగురేశారు. ఇదివరలో వార్డు సభ్యులుగా పనిచేసినప్పటికీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి అనేది ఎలాగూ ప్రతిష్టాత్మకమే. మొన్న 11 వతేదీన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఆయన కుటుంబానికి పట్టం కట్టారు. ఆయనకూ ఆయనతోపాటు వారి శ్రీమతి శశికళకూ గౌరవప్ర దమైన మెజారిటీ అందించి ప్రజా పాలనకు అశీర్వ దించారు. ఈ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 22 వార్డులుండగా., ఏకంగా 17 ని కాంగ్రెస్ ప్యానల్ గెలిపించుకుని సత్తా చాటింది. ఒక్క జూపల్లి రమేష్‌ని ఓడించడానికి సర్వ శక్తులూ ఒడ్డిన ప్రత్య ర్థులకు చివరికి భంగపాటు తప్పింది కాదు. పురాణాల్లో చదివామెప్పుడో. రుషులు యజ్ఞాలు చేస్తుంటే వాటిని పాడుచేసేందుకు రాక్షసులు రక్తమాంసాలు పోసేవారని. చివరికి ధర్మమే నిలబడిందని అవే పురాణాలు గొంతెత్తి ఘోషించిన విషయం తెలియంది కాదు. తాజా ఎన్నికను అంత తీవ్ర సంఘటనలతో పోల్చడం బహుశా సముచితం కాకపోవచ్చు. ఎందుకంటే రాజకీయవ న్నాకా., ఎన్నికలన్నాకా., ప్రత్యర్థుల మధ్యన ఎత్తులూ పై ఎత్తులూ సర్వసాధారణం. అయితే అసహజ పద్దతుల్లో ఎదుటివారి ప్రయోజనాలు దెబ్బతీయాలని చూసినప్పుడు మాత్రం ఆ అసహజత్వాన్ని ప్రకృతి అంగీకరించదు. ఇక్కడదే జరిగింది. జూపల్లి విజయాన్ని నిలువరించ లేకపోయారు. ప్రజాబలం ముందు కుట్రలూ కుతంత్రాలూ తోకముడిచాయి. ఒకే గొడుగుకింద ఉన్న వృక్షులు వెన్నంటే ఉంటూ వెన్నుపోటు పొడి చేందుకు తంటాలు పడ్డా పాపం వారి ఆశలు ఆవిరయ్యాయి.



**చైర్‌పర్సన్‌గా శశికళ**

అశ్వారావుపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ "ఓసి మహిళ" కు రిజర్వ్ కావడంతో., ఇటు కాంగ్రెస్ అటు బిఆర్ఎస్ పార్టీలు రెండూ వారి వారి అబ్యర్ధినులను బరిలో నిలిపాయి. జూపల్లి రమేష్ సతీమణి శశికళని 6 వార్డులో కాంగ్రెస్., మాజీ ఎంపిపి కాసాని వెంకటేశ్వరరావు కోడలైన నాగేశపద్మ ని 8 వార్డులో బిఆర్ఎస్ నిలబెట్టగా., ప్రస్తుతం కాంగ్రెస్ ప్యానల్ రావడంతో ఇక జూపల్లి శశికళ ఎన్నిక లాంఛనమే కావచ్చు. 16 వతేదీ ఛైర్మెన్ వైస్ ఛైర్మెన్ ల ఎన్నిక అధికారికంగా ఉంటుంది. అదేరోజు పదవీ ప్రమాణ స్వీకారం. తిరుగులేని మెజారిటీ సాధించడంతో కాంగ్రెస్ పని తేలికయింది.

**ఎంఎల్ఎ కష్టం ఫలించింది**

నామినేషన్ల ఘట్టం ముగిసిన మరు క్షణం నుంచీ అశ్వారావుపేట మున్సి పాలిటీ లో కాంగ్రెస్ జెండాని రెపరెప లాడించేందుకు ఎంఎల్ఎ జారె ఆదినారాయణ పడిన కష్టం వృధా కాలేదు. ఉదయం 5 గంటల నుంచీ రాత్రి 11 గంటల దాకా ప్రతీ వార్డు లోని ప్రతీ కుటుంబాన్నీ స్వయంగా కలిసి., తాను ఏవిధంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నారో ప్రతీ సామాన్యుడికీ అర్ధమయ్యేలా ఒప్పించ గలిగారు. ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిలో కనీసం నివసించడానికి ఇళ్ళు లేని ప్రతీ పేదకూ పార్టీల కతీతంగా న్యాయం చేస్తానని అందుకోసం 4వేల కుటుంబాలకు బహుళ అంతస్తు భవనాల నిర్మాణం జరుగుతుందని వివరించారు. ప్రతీ వార్డులో మురుగునీటి పారుదలకు పెద్దపీట వేస్తామని చెబుతూ అందుకు తగిన సాంకేతిక అంచనాలను సయితం ప్రజలకు అర్ధమయ్యేలా చెప్పడంలో ఆయన ఖచ్చితంగా విజయం సాధించారు. దీనికితోడు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు పేద మధ్య తరగతి విద్యార్ధినీ విద్యార్ధుల్లో కొత్త ఆశలు రేకెత్తించింది. పార్టీలకతీతంగా ఆయన సాగించిన ప్రచారం మాత్రం ఆదినారాయణ ప్రత్యేకతని చాటిచెప్పింది. ప్రతీవార్డులో 60 ఇళ్ళకు నలుగురు సమర్ధులైన కార్యకర్తలను నియమించి వారిద్వారా తమ భవిష్యత్ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలో ఆయన సఫలులయ్యారు.

**ప్రజలే జూపల్లి బలం**

ఈ ఎన్నిక అనేక సరికొత్త కోణాలను ఆవిష్కరించింది. మరెన్నో మెళకువలను భవిష్యత్ ఎన్నికల వ్యూహాలకు పోగేసి పెట్టింది. ఈరోజు జూపల్లి రమేష్ విజయం సాధించారంటే ఇది ఏదో గాలికి వచ్చి అంటుకున్న అదృష్టం కాదు. నాలుగుదశాబ్దాలుగా ప్రజల్లో ఉండి ఆయన సాగించిన సేవకు ప్రతిఫలం మాత్రమే. ముఖ్యంగా ఆయన సంపాదించుకున్న యువ సైన్యం నేడు ప్రాణాలొడ్డి పనిచేసింది. గడచిన పదిరోజులుగా వార్డుల వారీగా ఈ యువశక్తి ఎంతగా శ్రమించిందో చెప్పడానికి మాటలు చాలవు. అన్నిరకాలుగా దన్నుగా నిలబడ్డారు. వీరేకాకుండా ఇతరత్రా అనేక వర్గాల వయసుల వారంతా మనస్ఫూర్తిగా జూపల్లి ఛైర్మెన్ కావాలని ఆశించి పనిచేశారు. ప్రత్యర్థి పార్టీలకు ఈ పోల్‌మేనేజ్‌మెంట్ సరిగా లేకపోవడం పెద్ద దెబ్బే అని చెప్పాలి.

# బిఆర్ఎస్ నేత మాటేటి కిరణ్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం**

భారత రాష్ట్ర సమితి యువజన సంఘం నాయకుడు మాటేటి కిరణ్ కుమార్ కు హైకోర్టు శుక్రవారం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈనెల 1వ తేదీన బి ఆర్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును సీట్ పోలీసులు ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారించగా పోలీసుల చర్యను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలో ఆ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఆ నిరసన ర్యాలీ సందర్భంగా ఖమ్మం నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్ లో పోలీసులకు బిఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య జరిగిన తోపులాటలో సీఐ చేయి విరగడంతో ఖమ్మం టూ టౌన్ పోలీసులు ఆరుగురు బి ఆర్ ఎస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేశారు. వీరిలో బిఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగ



రాజు, టిఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం నగర ఉపాధ్యక్షుడు మాటేటి కిరణ్, నాయకులు పాలెపోగు వెంకట్ పాలెపోగు ఉపేందర్, భూక్య అశోక్, నామవరపు ఈశ్వర్ ల పై పలు సెక్షన్ ల కింద నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టారు. అదే రోజు పగడాల నాగరాజు తో పాటు పాలెపోగు వెంకట్ ,పాలెపోగు ఉపేందర్ లను పోలీసులు కస్టడీలోకి తీసుకొని ఖమ్మం జైలుకు తరలించారు. అయితే మాటేటి కిరణ్ ,భూక్య అశోక్ ,నామవరపు ఈశ్వర్ లు పోలీసులకు దొరక్కుండా తప్పించుకు న్నారు. కాగా తనపై అక్రమంగా కేసు నమోదు చేశారని బి ఆర్ ఎస్ యువజన నాయకుడు మాటేటి కిరణ్ హైకోర్టును ఆశ్రయించగా శుక్రవారం హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.



# కౌంటింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు

**కేంద్రాలను తనిఖీ చేసిన ఏసిపి వసుందర యాదవ్**

**సత్తుపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో సెయింట్ మేరీ స్కూల్లో ఏర్పాటుచేసిన మున్సిపాలిటీ ఎన్నికల అభ్యర్థుల ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. కౌంటింగ్ గదుల్లోకి అధికారులు అభ్యర్థులు ఏజెంటు తప్ప ఇతరుల ఎవరిని కూడా లోనికి వెళ్ళనీయకుండా గట్టి భద్రత ఏర్పాటు చేశారు. సెంట్ మేరీ స్కూల్లో మున్సిపాలిటీలోనే 23 వార్డులు గాను 48 పోలింగ్ బాక్స్ లను రెండు రౌండ్లతో, 23 టేబుల్స్ లెక్కింపు ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత వలయాన్ని పెట్టారు. కౌంటింగ్ కేంద్రాల్లోనికి వెళ్ళటానికి మహిళలు, పురుష,అభ్యర్థులను ఏజెంట్లను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేసి లోనకు పంపించారు. కౌంటింగ్ కేంద్రాలు వద్ద బయట కల్లూరు ఏసిపి వసుంధర యాదవ ఐపీఎస్ పర్యవేక్షణలో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తన సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు. పలుసార్లు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపీఎస్ కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి కిందిస్థాయి అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. సత్తుపల్లి కల్లూరు మున్సిపాలిటీల్లోని కౌంటింగ్ కేంద్రాల వద్దకు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సందర్శించి అధికారులకు సూచనలు ఇచ్చారు.

# ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం**

జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన



ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.